



# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 347 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 30 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



2లో

## ముదిరాజ్ లను

కుల బహిష్కరణ చేయడమేంటి

ఇంకా మనము ఏ కాలంలో ఉన్నాం

హక్కులను కాల రాస్తే సహించేది లేదు


2లో

నేతలు పార్టీ మారుతుండడంతో

## స్పందించిన కేటీఆర్


కొత్తతరం నాయకత్వాన్ని తయారుచేస్తాం

పోరాట పంథాలో కదం తొక్కుదాం : కేటీఆర్


2లో

## దీపాదాస్ మున్షీతో భేటీ ఐన కడియం శ్రీహరి, కూతురు కావ్య

కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని జోరుగా ప్రచారం




# గత ప్రభుత్వం అప్పుకు... ప్రస్తుత ప్రభుత్వంకు తిప్పలు..

## రుణం ఇచ్చిన సంస్థలు సర్కారుకు నోటీసులు

### ఒప్పందం ప్రకారం అప్పులు తీర్చాలంటూ ఒత్తిడి






బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక నిర్వహణ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మెడకు చుట్టుకున్నది. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఎడాపెడా చేసిన అప్పులు తీర్చాలని రుణం ఇచ్చిన సంస్థలు సర్కారుకు నోటీసులు పంపుతున్నాయి. ఒప్పందం ప్రకారం అప్పులు తీర్చాలంటూ ఒత్తిడి తెస్తున్నాయి. గతంలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి నోటీసులు అందగా తాజాగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ) నుంచి వచ్చాయి. ఆర్ఈసీ నుంచి తీసుకున్న రుణాలు నెలవారీగా చెల్లించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదిరింది. పీఎఫ్‌సీ నుంచి తీసుకున్న రుణాల్లో మూడు పద్దులకు క్వార్టర్లీ పేమెంట్స్ జరగాల్సి ఉండగా మరో రెండింటికి నెలవారీ చెల్లింపులు జరగాల్సి ఉన్నది. అందులో భాగంగానే పీఎఫ్‌సీ నుంచి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిల పేమెంట్స్ నోటీసులు వచ్చాయి. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గతేడాది డిసెంబర్, ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను మొత్తం రూ.1,441 కోట్లు ప్రిన్సిపల్ (అసలు) చెల్లించాలని పీఎఫ్‌సీ మేనేజింగ్ డైరెక్టర్ ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. లేని పక్షంలో కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థను ఎన్‌పీఏ (నాన్ పర్‌ఫార్మింగ్ ఎస్సెట్)గా ప్రకటించాల్సి వస్తుందని ఆయన నోటీసు ద్వారా హెచ్చరించారు. ఒప్పందం ప్రకారం గత ప్రభుత్వంలోనూ ప్రిన్సిపల్ (అసలు) చెల్లించాలంటూ ఆయా కంపెనీలు లేఖలు రాసినా నిర్దిష్ట గడువులోగా పేమెంట్ జరగలేదు. ఈలోపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.

– తీన్మార్ న్యూస్, హైదరాబాద్

# యాసంగి రైతుబంధు

## చెల్లింపుల ప్రక్రియ 92.68శాతం పూర్తి

64లక్షల 75వేల 320మంది రైతుల ఖాతాలకు డబ్బులు రూ. 5,575 కోట్ల డబ్బు ఖాతాల్లో జమ చేసినట్లుగా ప్రకటించిన వ్యవసాయ శాఖ



2లో

# ఫోన్ ట్యాపింగ్ రుజువైతే చర్లపల్లి జైలులో చిప్పకూడు

2లో..

కేటీఆర్ ను హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, మార్చి 29 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాల్మీకి బోయలతో సమావేశమైన ఆయన రాజకీయాంశాలతో పాటు ఫోన్ ట్యాపింగ్‌పై స్పందించారు. కొంతమంది ఫోన్‌లు విన్నామని కేటీఆర్ అంటున్నారని, అలా చేసి ఉంటే రుజువైతే చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలోనే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని.. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ పట్టించు కోలేదన్నారు. పొరపాట్లు చేయొద్దని గతంలో చెప్పినా అధికారులు వినిపించుకోకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. తప్పులు చేసినందుకే కొందరు అధికారులు జైలుకు వెళ్లారన్నారు. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని, ఇప్పటి కైనా అహంకారం తగ్గించుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమిటన్నారు. ఎవరైనా ఇతర కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా అని రేవంత్ ప్రశ్నించారు. భార్య, భర్తల మధ్య ఫోన్లు వినే దుర్మార్గానికి గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. కొంతమంది ఫోన్లు విన్నామని కేటీఆర్ అంటున్నారని..

# తెలంగాణలో భానుడి భగభగలు

రాష్ట్ర వ్యాప్తంగా నమోదవుతున్న తీవ్ర ఉష్ణోగ్రతలు

సాధారణం కన్నా 4 నుండి 6.5 డిగ్రీలు అధికం


2 లో..


2లో

## ఉచిత డీఎస్సీ కోచింగ్ కు ప్రకటన

### అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానం

# గత ప్రభుత్వం అప్పుకు.. ప్రస్తుత ప్రభుత్వంకు తిప్పలు

## రుణం ఇచ్చిన సంస్థలు సర్కారుకు నోటీసులు

## ఒప్పందం ప్రకారం అప్పులు తీర్చాలంటూ ఒత్తిడి

**తెలంగాణ బ్యూరో, మార్చి 29 (తీన్మార్ న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక నిర్వహణ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మెడకు చుట్టుకున్నది. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఎడాపెడా చేసిన అప్పులు తీర్చాలని రుణం ఇచ్చిన సంస్థలు సర్కారుకు నోటీసులు పంపుతున్నాయి. ఒప్పందం ప్రకారం అప్పులు తీర్చాలంటూ ఒత్తిడి తెస్తున్నాయి. గతంలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి నోటీసులు అందగా తాజాగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ) నుంచి వచ్చాయి. ఆర్ఈసీ నుంచి తీసుకున్న రుణాలు నెలవారీగా చెల్లించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదిరింది. పీఎఫ్‌సీ నుంచి తీసుకున్న రుణాల్లో మూడు పద్దులకు క్వార్టర్లీ పేమెంట్స్ జరగాల్సి ఉండగా మరో రెండింటికి నెలవారీ చెల్లింపులు జరగాల్సి ఉన్నది. అందులో భాగంగానే పీఎఫ్‌సీ నుంచి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిల పేమెంట్స్ నోటీసులు వచ్చాయి. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గతేడాది డిసెంబర్, ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను మొత్తం రూ.1,441 కోట్లు ప్రిన్సిపల్ (అసలు) చెల్లించాలని పీఎఫ్‌సీ మేనేజింగ్ డైరెక్టర్ ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. లేని పక్షంలో కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థను ఎన్‌పీఏ (నాన్ పర్‌ఫార్మింగ్ ఎస్సెట్)గా ప్రకటించాల్సి వస్తుందని ఆయన నోటీసు ద్వారా హెచ్చరించారు. ఒప్పందం ప్రకారం గత ప్రభుత్వంలోనూ ప్రిన్సిపల్ (అసలు) చెల్లించాలంటూ ఆయా కంపెనీలు లేఖలు రాసినా నిర్దిష్ట గడువులోగా పేమెంట్ జరగలేదు. ఈలోపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. బకాయిలు చెల్లించాలంటూ ఇరిగేషన్ డిపార్టుమెంటుకు రెండు కంపెనీలు లేఖలు రాస్తూ ఉన్నాయి. అందులో భాగంగా గతేడాది డిసెంబర్, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసాలకు చెల్లించాల్సిన ఐదు పద్దుల కింద రూ.1,441 కోట్లు చెల్లించాలని, లేని పక్షంలో కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్‌ను దివాలా తీసిన సంస్థగా ప్రకటించక తప్పని పరిస్థితులు ఉత్పన్నమవుతాయని పీఎఫ్‌సీ తన తాజా లేఖలో పేర్కొన్నది. ఇప్పటికిప్పుడు చెల్లింపులు చేసే పరిస్థితి లేకపోవడంతో వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పేమెంట్ చేయడంపై ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోనున్నది. గత ప్రభుత్వం చేసిన నిర్వాకానికి ప్రస్తుత గవర్నమెంట్ జవాబుదారీగా వ్యవహరించాల్సి వస్తున్నదని ఇరిగేషన్ డిపార్ట్‌మెంటుకు చెందిన ఓ అధికారి వ్యాఖ్యానించారు. ఏ ప్రభుత్వం అప్పు చేసినా ఒప్పందం ప్రకారం తీర్చక తప్పదని, కానీ ట్రాన్సిషన్ పీరియడ్‌లో కొన్ని చిక్కులు ఉంటాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, అప్పటి వరకు కొన్ని సర్దుబాట్లు తప్పవని ఆ ఆఫీసర్ పేర్కొన్నారు. వాయిదాలు సకాలంలో చెల్లించక పోవడంతో వడ్డీ భారం పెరుగుతుందని, దీన్ని ప్రభుత్వం భరించడం మినహా మరో మార్గం లేదన్నారు. దివాలా సంస్థగా ప్రకటిస్తే కాళేశ్వరం కార్పొరేషన్‌కు భవిష్యత్తులో రుణాలు పుట్టకపోగా రాష్ట్ర ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా బదులిచ్చారు.

# వచ్చే రెండు నెలల పాటు 'వేడి సెగలు'

### దేశంలో చాలా చోట్ల 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

### రాష్ట్రంలో 20 జిల్లాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

### జూన్ వరకు ఉంటుందని వాతావరణశాఖ నిపుణుల అంచనా

**న్యూఢిల్లీ, మార్చి 29 (తీన్మార్ న్యూస్):** దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోయాయి. సాధారణంతో పోలిస్తే 2-3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. తెలంగాణతోపాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో వేడి సెగలు రేగుతున్నాయి. గత రెండు నెలలకు సంబంధించి ఈ రాష్ట్రాల్లో అత్యంత లోటు వర్షపాతం కొనసాగుతున్నట్టు వాతావరణ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తీవ్ర వర్షాభావం,అధిక వేడి ఉండే ఎల్‌నినో పరిస్థితులు జూన్ వరకు కొనసాగే అవకాశం కనిపిస్తోందని.. అంటే వచ్చే రెండు నెలలు ఎండల మంటలు తప్పకపోవచ్చని వాతావరణ నిపుణులు చెప్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఇప్పటికే హెచ్చరికలు కూడా జారీ చేశాయి. దేశవ్యాప్తంగా ఈ వేసవికాలంలో భానుడి భగభగలు తప్పకపోవచ్చని వాతావరణ నిపుణులు చెప్తున్నారు. ఆసియా ఖండంలోని దేశాల్లో తీవ్ర వర్షాభావం, అధిక వేడికి కారణమయ్యే ఎల్‌నినో పరిస్థితులు జూన్ వరకు కొనసాగవచ్చని పేర్కొంటున్నారు. భారత వాతావరణ శాఖ కూడా దీనిపై ఇప్పటికే ప్రకటన జారీ చేసింది. ఈసారి సాధారణం కంటే అధికంగా వడగాడ్పులు వీయవచ్చని కూడా అంచనా వేసింది. పరిస్థితులు కూడా ఇందుకు అనుగుణంగానే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం (మార్చి చివరివారంలో) ఉండాల్సిన సాధారణ ఉష్ణోగ్రతల కంటే రెండు, మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ గణాంకాలు చెప్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాలు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్‌లలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తీవ్రమవుతున్న ఎండల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రజలకు హెచ్చరికలు, మార్గదర్శకాలు జారీ చేసింది. తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు కూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించాయి. ఉత్తర భారతంలోనూ పలు ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో సాధారణం కంటే మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో తేమ శాతం పెరిగిపోతుండటంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారు. దీనికితోడు పలు ప్రాంతాల్లో వేడిగాలులు వీస్తుండటం మరింత సమస్యగా మారిందని నిపుణులు చెప్తున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయట తిరగకూడదని, ఆరు బయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. వీలైనంత మేర నీటిని తాగుతూ ఉండాలని, శరీరం చల్లగా ఉండేలా చూసుకోవాలని వివరిస్తున్నారు. జిమ్‌లు, బయటా వ్యాయామాలు చేసేవారు కూడా జాగ్రత్తగా ఉండాలని.. డీహైడ్రేషన్, ఇతర పరిస్థితుల వల్ల ఆరోగ్యం ఒక్కసారిగా దెబ్బతినవచ్చని హెచ్చరిస్తున్నారు. గతేడాది కంటే వేగంగా ఈసారి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. వాతావరణంలో నెలకొంటున్న మార్పుల వల్లే ఈ పరిస్థితి కనిపిస్తోంది. అయితే ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే వచ్చే వారం రోజుల పాటు ఎండ వేడి ఎక్కువగా ఉన్నా వడగాడ్పులు వీచే అవకాశం లేదు. ఏప్రిల్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువగా ఉంటాయని అంచనా. ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన ఉష్ణోగ్రతల అంచనాలను ఏప్రిల్ 1న విడుదల

## ఉచిత డీఎస్సీ కోచింగ్ కు ప్రకటన విడుదల

### అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానం

**తెలంగాణ బ్యూరో, మార్చి 29 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో డీఎస్సీ కోచింగ్ తీసుకోలేని ఆర్థిక స్తోమత లేని వారికి తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ తీపి కబురు చెప్పింది. డిఎస్సీ అర్హులైన అభ్యర్థులకు ఫ్రీగా కోచింగ్ ఇవ్వటమే కాకుండా రూ. 1500 బుక్ ఫండ్ ను ఇవ్వనుంది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఈ ప్రక్రియ మార్చి 13వ తీదీన ప్రారంభం కాగా ఏప్రిల్ 5వ తేదీని తుది గడువుగా ప్రకటించారు. వెబ్ సైట్ లోకి వెళ్లి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది.

**ఫ్రీ కోచింగ్ ముఖ్య వివరాలు:**
ఈ ఫ్రీ కోచింగ్ కోసం 10వేల మందిని ఎంపిక చేయనున్నారు. ఆయా జిల్లాల కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు.ఇందులో 7000 మంది ఎస్జీటీ అభ్యర్థులకు, 3000 మంది స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తామని బీసీ సంక్షేమ శాఖ తెలిపింది. ఎంపికైన అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్‌తోపాటు స్టడీ మెటీరియల్ ఖర్చును కూడా అందించనున్నారు. అప్లయ్ చేసుకునే అభ్యర్థి కుటుంబం వార్షికాదాయం రూ.5 లక్షలు మించకూడదు. టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవడాని అర్హులై ఉండాలి. వెబ్ సైట్ లోకి వెళ్లి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దరఖాస్తులకు చివరి తేదీ - ఏప్రిల్ 05, 2024. 040-29303130 ఫోన్ నంబర్ ను సంప్రదించవచ్చు.

## ఫోన్ ట్యాపింగ్ రుజువైతే చర్లపల్లి జైలులో చిప్పకూడు

### కేటీఆర్ ను హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి

మంది సంసారాల్లో వేలు పెట్టి చూడాల్సిన అవసరం కేటీఆర్‌కు ఎందుకు వచ్చిందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోందని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్‌ను ఓడించి రేవంత్ రెడ్డిని బలహీనపర్చే కుట్ర జరుగుతోందని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయన్నారు. పదేళ్లుగా మోదీ ప్రధానిగా ఉండి మహబూబ్ నగర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. ఏం ముఖం పెట్టుకుని మహబూబ్ నగర్ లో బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారన్నారు. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వాల్మీకి బోయల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికల తర్వాత ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## దీపాదాస్ మున్షీతో భేటీ ఐన కడియం శ్రీహరి కూతురు కావ్య

### కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని జోరుగా ప్రచారం

**హైదరాబాద్, మార్చి 29 (తీన్మార్ న్యూస్):** మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ శుక్రవారం భేటీ అయ్యారు. కడియం శ్రీహరితో పాటు ఆయన కూతురు కడియం కావ్యను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు టిక్కెట్టు కేటాయించింది. అయితే ఈ నెల 28వ తేదీన వరంగల్ ఎంపీ స్థానం నుండి పోటీ చేయబోనని కావ్య ప్రకటించారు. ఈ మేరకు కేసీఆర్ కు లేఖ రాశారు. కడియం కావ్యతో పాటు కడియం శ్రీహరి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందనే ప్రచారం సాగుతుంది. బీఆర్ఎస్ కు చెందిన మరికొందరు నేతలు కూడ కాంగ్రెస్ పార్టీలో చేరే



అవకాశం ఉందని ప్రచారం సాగుతుంది.అయితే ఈ విషయమై స్పష్టత రానుంది. స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ స్థానం నుండి కడియం శ్రీహరి ప్రస్తుతం ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కడియం శ్రీహరికి పార్టీలో సముచిత స్థానం ఇవ్వనుందని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చినట్టుగా ప్రచారం సాగుతుంది. అయితే ఈ విషయమై స్పష్టత రావాల్సి ఉంది. కడియం శ్రీహరితో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షి భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని కడియం శ్రీహరిని దీపాదాస్ మున్షి ఆహ్వానించారు. ఇవాళ ఉదయమే బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ కె.కేశవరావు సీఎం అనుముల రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. కేశవరావు, ఆయన కూతురు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

# నేతలు పార్టీ మారుతుండడంతో స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 29 (తీన్మార్ న్యూస్):** బీఆర్ఎస్‌ను ఆ పార్టీ కీలక నేతలు వరుసగా వీడుతున్నారు. పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కూడ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని ప్రచారం సాగుతుంది. ఈ తరుణంలో సోషల్ మీడియా వేదికగా ఆ పార్టీ నేత కల్వకుంట్ల తారకరామారావు స్పందించారు. శూన్యం నుండి సునామీ సృష్టించి అసాధ్యం అనుకున్న తెలంగాణను సాధించిన ధీశాలి మన కేసీఆర్ అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధన కోసం ఒక్కడుగా బయలుదేరి అనేక అవమానాలను ఎదుర్కొన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కుట్రలు, కుతతంత్రాలు, ద్రోహాలను కేసీఆర్ చేధించారని ఆయన ప్రస్తావించారు. 14 ఏళ్ల పాటు పోరాటం చేసి తెలంగాణను సాధించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులను కేసీఆర్ నింపారన్నారు. బీఆర్ఎస్ ను ప్రజలే గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటారన్నారు. కొత్తతరం నాయకత్వాన్ని తయారుచేస్తాం, పోరాట పంథాలో కదం తొక్కుదామని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత



బీఆర్ఎస్ కు చెందిన కీలక నేతలు వరుసగా ఆ పార్టీని వీడుతున్నారు. బీఆర్ఎస్ కు చెందిన కొందరు ప్రజా ప్రతినిధులు కూడ కాంగ్రెస్, బీజేపీల్లో చేరారు. అయితే అధికారంలో ఉన్న సమయంలో పార్టీలో కొనసాగి అధికారం కోల్పోగానే ఇతర పార్టీల్లో చేరడంపై బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో విడుదలైన ప్రవేశాల నోటిఫికేషన్




**ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులు ఆహ్వానం**

**తెలంగాణ బ్యూరో, మార్చి 29 (తీన్మార్ న్యూస్):** పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాల నోటిఫికేషన్ వచ్చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రీయ విద్యాలయాల్లోనూ 2024-25 విద్యా సంవత్సరానికిగానూ ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నారు. తల్లిదండ్రులు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించే సంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలను భావిస్తారు. ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవడంతోపాటు క్వాలిటీ ఎడ్యుకేషన్, క్రమశిక్షణకు పెద్దపీట వేస్తాయి. అందుకే చాలా మంది పేరెంట్స్ తమ పిల్లలను కేంద్రీయ విద్యాలయాల్లో చేర్పించడానికి ఆసక్తి చూపుతుంటారు. ఒకటో తరగతి ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏప్రిల్ 1 ఉదయం 10 గంటల నుంచి ఏప్రిల్ 15 సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది. కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటో తరగతిలో పిల్లలను చేర్చాలంటే వారి వయసు కనీసం 6 సంవత్సరాలు ఉండాలి. అంత కంటే తక్కువ వయసు ఉంటే విద్యార్థుల అడ్మిషన్ ఫారమ్స్‌ను తిరస్కరిస్తారు. 2024 మార్చి 1 నాటికి 6 ఏళ్లు నిండిన విద్యార్థుల తరఫున వారి పేరెంట్స్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకటో తరగతిలో సీటు కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి తొలి ప్రావిజనల్ లిస్ట్‌ను ఏప్రిల్ 19న ప్రకటిస్తారు. సీట్లు ఖాళీని బట్టి రెండో ప్రావిజనల్ జాబితాను ఏప్రిల్ 29న, మూడో ప్రావిజనల్ జాబితాను మే 8న విడుదల చేయనున్నట్టు కేవీ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. దీంతోపాటు రెండు, ఆ పైతరగతుల్లో (ఇంటర్ మినహాయించి) ఖాళీగా ఉండే సీట్ల భర్తీకి ఏప్రిల్ 1 ఉదయం 8గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 4గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలి. రెండో తరగతికి ఎంపికైన వారి జాబితాను ఏప్రిల్ 15న, మిగతా తరగతులన్నింటిలో అడ్మిషన్లకు జూన్ 29 తుది గడువుగా ప్రకటించారు. ఎంపికైన వారి జాబితాను 20 రోజుల్లోపు వెల్లడిస్తారు. మరిన్ని వివరాల కోసం కేంద్రీయ విద్యాలయం అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించండి. నాన్-రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్ఆర్ఐ)కు చెందిన పిల్లల అడ్మిషన్ ఫారమ్‌లను కేంద్రీయ విద్యాలయాలు అంగీకరించవు.

# యాసంగి రైతుబంధు చెల్లింపుల ప్రక్రియ 92.68శాతం పూర్తి

### 64లక్షల 75వేల 320మంది రైతుల ఖాతాలకు డబ్బులు

### రూ. 5,575 కోట్ల డబ్బు ఖాతాల్లో జమ చేసినట్లుగా ప్రకటించిన వ్యవసాయ శాఖ

తెలంగాణ బ్యూరో, మార్చి 29 (తీన్మార్ న్యూస్): యాసంగి రైతుబంధు చెల్లింపుల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం 92.68శాతం పూర్తి చేసింది. మార్చి 28వ తేదీ నాటికి ఐదు ఎకరాల వరకు ఉన్న 64లక్షల 75వేల 320మంది రైతులకు సంబంధించి 1కోటి 11లక్షల 49,534 ఎకరాలకు సంబంధించిన 5,575 కోట్ల డబ్బులను ఖాతాల్లో జమ చేసినట్లుగా వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఇప్పటివరకు జరిగిన చెల్లింపుల ప్రకారం ఒక ఎకరం లోపు ఉన్న రైతులు 22,24,870మందికి, రెండెకరాల లోపు ఉన్న రైతులు 17,72,675 మంది, మూడెకరాల లోపు 11,30,788 మంది, నాలుగెకరాల లోపు 6,54,419 రైతులు, అయిదెకరాల లోపు 4,92,568 మంది రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ అయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా కొత్త ప్రభుత్వం తొలి వంద రోజుల్లోనే దాదాపు 80 శాతం మంది రైతులకు రైతు బంధు చెల్లింపులు చేసింది. తాజా లెక్కల మేరకు 92.68శాతం చెల్లింపులు పూర్తి చేసింది. ఒక ఎకరం నుంచి మొదలుపెట్టి రెండు, మూడు ఎకరాల వరకు చెల్లింపులు చేసిన ప్రభుత్వం మార్చిలో అయిదెకరాల వరకు భూములున్న రైతులందరికీ ఈ సాయాన్ని అందజేసింది. గతంలో ఉన్న వివరాల ప్రకారమే యాసంగి రైతు బంధు చెల్లింపులు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. గత ప్రభుత్వం ఇచ్చినట్లు గుట్టలు, కొండలు, రోడ్లు, వెంచర్ వేసిన భూములకు రైతు బంధు ఇచ్చేది లేదని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు.




దుబారా లేకుండా, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేలా ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖను ఆదేశించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతు బంధుకు బదులు త్వరలోనే రైతు భరోసా పథకం అమలు చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది.

## ఇంకా మనము ఏ కాలంలో ఉన్నాం ..

### హక్కులను కాల రాస్తే సహించేది లేదు

**రాష్ట్ర ముదిరాజ్ జేఏసీ చైర్మన్ పోల్కం లక్ష్మీనారాయణ**

సిద్దిపేట, మార్చి 29 (తీన్మార్ న్యూస్): మా హక్కులను కాల రాస్తే సహించేది లేదని రాష్ట్ర ముదిరాజ్ జేఏసీ చైర్మన్ పోల్కం లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో మీడియా సమావేశంలో మాట్లాడారు సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం కాజీపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులను బహిష్కరించడంపై ఆయన మండిపడ్డారు. ఏ నాగరికతలో జీవిస్తున్నామని మా జాతి బిడ్డలను బహిష్కరించడమేంటి అన్నారు. స్వసంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన మా ముదిరాజులపై అణిచివేత ధోరణి మార్చుకో లేదన్నారు. మా ముదిరాజ్ బిడ్డలు మా చేపలు పట్టడం మా అక్కని ప్రశ్నించినందుకే వెలివేయడం ఏమైనా చర్య అన్నారు. తెలంగాణ పల్లె జిల్లాల్లో మా ముదిరాజ్ కులస్తులని గ్రామ బహిష్కరణలు వెలివేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని మండిపడ్డారు. మా పోరాటం అహింస మార్గంలోనే మా హక్కులను సాధించుకుంటామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రంలోని ముదిరాజులందరినీ ఏకం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మా సమస్యను వినిపిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి త్వరగా మా ముదిరాజులకు సొసైటీ ఏర్పాటు చేసి చెరువులను ముదిరాజులకు అప్పగించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా చైర్మన్ లింగాల పుష్పలత, రాష్ట్ర ముదిరాజ్ జేసి వైస్ చైర్మన్ లు పగిడాల సుధాకర్, జంగిటి శ్రీనివాస్ముదిరాజ్, ఉస్తేమ్ శ్రీనివాస్, జిల్లా చైర్మన్ గుంటుకు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చికెన్ సత్తి, జిల్లా మీడియా ఇన్ చార్జ్ పుప్పాల బాలేష్, తూప్రాన్ ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఉచితాలకు హద్దు లేదా!

ఉచిత పథకాలు రాజ్యాంగబద్ధమా? అనే అంశం మరలా తెరపైకి వచ్చింది. గతంలో దీనిపై అనేక చర్చలు జరిగాయి. అత్యున్నత న్యాయస్థానం వరకూ వెళ్ళింది. ఎన్నికల సంఘం దీనిని పరిశీలన చేయాలనే సూచనలు వచ్చాయి. ప్రధాన మంత్రి మోడీ అధికారమే పరమావధిగా సంక్షేమాన్ని ఏమాత్రం పెంచని ఉచితా లు ఆర్థికాభివృద్ధికి ఆటంకం అంటూ ప్రకటన కూడా చేశారు. తాజాగా మరలా సుప్రీం కోర్టులో ఈ ఉచితాలు అనుచితం అంటూ ఓ ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది. సుప్రీం కోర్టు కూడా ఈ పిల్ స్వీకరించి దీనిని అత్యంత ప్రాముఖ్యత గల అంశంగా ప్రకటించడం జరిగింది. దేశంలో ఆర్థిక సమతుల్యత చాలా ముఖ్యం. అందరి దగ్గరా సమానంగా డబ్బు ఉండకపోవచ్చు. కనీస అవసరాలైనా అందరికీ తీరేలా ఉండాలన్నది రాజ్యాంగ మౌలిక సూత్రం. ఈ ఉద్దేశం తోనే కొన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. అయితే కాలం గడుస్తున్న కొద్దీ సంక్షేమం అనేది శృతిమించి..

ఉచితాలు తెరపైకి వచ్చాయనే అభిప్రాయాలున్నాయి. అన్నం పెడితే ఒక పూట ఆకలి తీరుతుంది. కానీ అన్నం సంపాదించుకునే మార్గం చూపితే జీవితాంతం ఆకలి తీరుతుంది. జీవితాంతం ఆకలి తీర్చే మార్గం చూపడమే నిజమైన అభివృద్ధి. కానీ ప్రభుత్వాలు మాత్రం శాశ్వత పరిష్కారం వైపు కాకుండా తాయిలాలు పేరిట ఉపశమనాలు కల్పిస్తూ సంక్షేమం అని గొప్పగా చెప్పుకుంటున్నాయి. దేశం మొత్తం మీద అన్ని ప్రభుత్వాలు పోటాపోటీగా ఈ రకమైన ఉచిత పథకాల ప్రవాహాన్ని కొనసాగిస్తున్నాయి. అధికారాన్ని దక్కించుకోవడమే పరమావధిగా ఎన్నికల ముందు అమలు సాధ్యంకాని ఉచిత హామీలను ఇచ్చే రాజకీయ పార్టీలు పని చేస్తున్నాయి. దీనికి ఏ రాజకీయ పక్షం కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే వీరు అందరూ కూడా ఒక తానులో ముక్కలే. పదవులే పరమావధిగా అధికారమే అంతిమ లక్ష్యంగా ప్రజలకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తున్నారు. అంతేకాదు ఉచిత వరాల ప్రక్రియ అనేది ఒక వేలం పాటలా తయారు అయింది. ఒక రాజకీయ పక్షం ఒక ఉచితం ప్రకటిస్తే దానిని మించి మరో రాజకీయ పక్షం పోటీగా ప్రకటనలు చేస్తున్నది. శ్రేయోరాజ్య స్థాపనే లక్ష్యంగా గల ప్రభుత్వాలు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడంలో తప్పులేదు. అది ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత కూడా. దేశంలో దారిద్ర్యంతో ఇబ్బందిపడుతున్న, ఆకలి కోరల్లో చిక్కుకున్న ప్రజానీకాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అయితే ఈ బాధ్యత నిర్వహించే సందర్భంలో సంక్షేమం, అభివృద్ధి ఈ రెండూ కూడా జోడెద్దుల బండిలాగ కలిసిమెలిసి ప్రయాణం చేసే రీతిలో ప్రభుత్వాలు నడుచుకోవాలి. దీనిలో ఏ ఒక్కటి విస్మరించినా ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం కావడం ఖాయం. అయినా ప్రస్తుత ప్రభుత్వాలు ఈ లక్ష్యాలను పక్కన పెట్టి అధికారమే పరమావధిగా ఓటు బ్యాంకు రాజకీయాలతో జనాకర్షక ఉచిత పథకాలను ప్రకటిస్తూ ముందుకు పోతున్నాయి. దీని వలన ప్రభుత్వ ఆదాయంలో సగభాగం ఉచిత తాయిలాలకు మిగిలిన సగభాగం ఉద్యోగుల జీతాలకు పోతున్నది. అటువంటప్పుడు అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కడ ఉంటుంది. అభివృద్ధికి సంక్షేమానికి తారతమ్యం లేకుండా పోతూ ఉంది. ప్రజలు గతంలో సమష్టి ప్రయోజనాల కోసం నాయకులను డిమాండ్ చేసే వారు. అది కాలక్రమేణా వ్యక్తిగత ప్రయోజనాల వైపు మరలిపోయింది. దీనిని గ్రహించిన నాయకులు అదే దిశగా ప్రయాణం చేసి ప్రజలను వ్యక్తిగతంగా సంతృప్తి పరచడంలో తలమునకలవుతున్నారు. అయితే ఇవన్నీ ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కాదని నాయకులకు తెలుసు. శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉండాలి. అవి లేకపోతే ఎప్పటికీ పేదరికం అంతం కాదు. అయితే ఆర్థిక అసమానతలు అసాధారణంగా పెరుగుతున్న మన ఎగుడుదిగుడు సమాజంలో అట్టడుగు నుంచే బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. పైగా, మనది సంక్షేమ రాజ్యమని రాజ్యాంగంలో రాసుకున్నాం. అభివృద్ధిలో వారినీ భాగస్వాముల్ని చేసేలా సమ్మిళిత ప్రగతి అవసరం. అందుకై చేపట్టే సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ఆ ముసుగులో యోగ్యతలు, అర్హతలతో నిమిత్తం లేకుండా అమలు చేసే పథకాలు అమలు ఎప్పటికీ సమర్థనీయం కాదు. సమష్టి ప్రయోజనాలు కోసం చేపట్టే ఉచిత పథకాలు అన్నీ ఉత్పాదకమైన విగానే భావించాలి. ఎందుకంటే ఉచిత వైద్యం, ఉచిత విద్య ఇలాంటివి ఉత్పాదకతను మెరుగు పరుస్తాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువుల అందించడం, మధ్యాహ్న భోజన పథకం, అంగన్ వాడీల ద్వారా పిల్లలకు, మహిళలకు పోషకాహారాన్ని అందించడం ఏ ఆధారం లేని వృద్ధులుకు, వితంతువులకు, వికలాంగులకు ఇచ్చే ఫించన్, రైతు బంధు, రైతు భరోసా వంటి పథకాలు వలన ఎన్నో సత్ఫలితాలు వస్తున్నాయి. ఇటువంటి వాటిని లక్ష్యం నెరవేరే వరకూ ఎప్పటికీ కొనసాగించాలి. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పరు. అదే మీరు ఒక కులానికి చెందిన వారు మీ వయసు ఇంత దాటితే నగదు బదిలీ చేస్తాం అనే పథకాలు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప సామాజిక సంక్షేమాన్ని పెంచవు. అయితే దీనికి భిన్నంగా మా ప్రభుత్వం అధికారం లోనికి వస్తే కలర్ టివి ఇస్తాం. మిక్సీ ఇస్తాం, మొబైల్ ఫోన్ ఇస్తాం, గ్రైండర్ ఇస్తాం, స్కూటీ ఇస్తాం, బంగారం ఇస్తాం అంటూ కొన్ని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. వినోదం, విలాసాలను ఉచితంగా ఇవ్వడం సంక్షేమం అవుతుందా? మతపరమైన యాత్రల కు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం, వివాహాలకు బహుమతి అందించడం వంటి వాటిని సంక్షేమ కార్యక్రమాలు అనవచ్చా? దీనికి పోటీగా రాజకీయ పక్షాలు ఈ తరహా మరిన్ని తాయిలాలు ప్రకటించుకుంటూ పోతే నిధులు ఎక్కడ నుంచి వస్తాయి అనే ఆలోచనే ప్రభుత్వాలకు స్ఫురించడం లేదు. దీనితో పాటు ఎవరి కోసం సంక్షేమ కార్యక్రమాలు రూపకల్పన చేసి నిధులు ఖర్చు చేస్తే ఆ వర్గ ప్రయోజనాలు మెరుగవ్వాలి. అయితే సంక్షేమ ఉచితాలను పొందే వారిలో దాదాపు 30% శ్రీమంతులు ఉన్నారు. ఇది కూడా ప్రభుత్వాలకు తెలియంది కాదు. పేద ప్రజలకు చెందాల్సిన సంక్షేమ నిధులు శ్రీమంతులకు కట్టబెట్టి సమాజంలో మరింత ఆదాయ అసమానతల పెంపుకు ప్రభుత్వాలు సహకరిస్తున్నాయి. ఏది సంక్షేమ కార్యక్రమం, ఏది కాదు అనే తేడా కూడా గుర్తించలేనంత స్థితిలో నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయి. పేదలకు అందించే ఉచిత పథకాలను విమర్శించేవారు పెద్దలకు అందించే ప్రయోజనాలు గురించి మాట్లాడటం లేదు.

# పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలకు పట్టాలివ్వాలి

**– ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి**

**– భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేత**

**– గుమ్మడి నర్సయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే**



నేరేడుచర్ల, మార్చి 29(తీన్మార్ న్యూస్): హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసెలకు శాశ్వత పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ లో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ని తమ నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు గోకినపెల్లి వేంకటేశ్వర రావు లు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 243, 244 లో నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వ హాయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలని అనేకమార్లు కలెక్టర్ కి సంబంధిత అధికారులను,మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి కలిసి వినతి పత్రాలు ఇచ్చి తెలియజేశారు. అయినా నిర్లక్ష్యం చేస్తూ గుడిసెలను తొలగించి పేదలపైన, నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారన్నారు. మీ ప్రభుత్వం వస్తే పేదలకు ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 5 లక్షల కో రూపాయలు ఇస్తానన్న హామీ మేరకు ఎప్పటినుంచో నేరేడుచర్ల ప్రభుత్వ స్థలంలో గుడిసెలేసుకొని నివాస ఉంటున్న 250 కుటుంబాల వారికి వర్తించేలా చేసి, స్థలాలకు పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్డి.హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ మండల బూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్ తో సమావేశం



టేక్మాల్, మార్చి 29(తీన్మార్ న్యూస్): జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ గురువారం రాత్రి టేక్మాల్ మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు సోషల్ మీడియా వారియర్స్ తో మీటింగ్ జరిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి భూత్ స్థాయి కార్యకర్త మరియు సోషల్ మీడియా వారియర్స్ కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అందోల్ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షులు నవీన్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్దిరాములు, మాజీ మండల అధ్యక్షులు ఎల్లుపేట్ రాజు, ఉపాధ్యక్షులు వడ్డె రాములు, బీజేవైఎం అధ్యక్షులు పవన్, అశోక్, చల్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక లారీ డ్రైవర్ విజయ గాథా



దేవరకొండ, మార్చి 29(తీన్మార్ న్యూస్): డిండి మండలం, ఖానాపూర్ గ్రామానికి చెందిన దోకూరి శ్రీశైలం అనే అతను గత పది సంవత్సరాల నుండి లారీ డ్రైవర్ గా పనిచేశారు. లారీ డ్రైవర్ గా ఎన్ని రోజులు పనిచేసిన చాలు చాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు ఈ తరుణంలో ఒకరోజు అనుకోకుండా అతనికి ఒక వ్యక్తి కలిసి వేస్టేజ్ బిజినెస్ గురించి నా దగ్గర ఒక బిజినెస్ ఉంది ఆ బిజినెస్ నువ్వు చేస్తే మంచి ఆదాయం సంపడిస్తవని మంచి జీవితాన్ని ఆనందిస్తావని అతను అనడంతో మొదట్లో కొంత అనాసక్తి చూపించిన తరువాత వేరే దారి లేక అతను అతను సూచించిన వేస్టేజీ ప్రోడక్ట్ బిజినెస్ అనే వ్యాపారంలో అడుగుపెట్టి రెండు సంవత్సరాల లోపల అతను ఒక కారుకు ఓనర్ కాగలిగారు మరియు అతనికి ప్రతి నెల 50 వేల రూపాయలు జీతం గా తీసుకుంటూ తమ కుటుంబాన్ని ఎంతో సంతోషంగా చూసుకుంటున్నారు. అతను మాట్లాడుతూ ఈ వేస్టేజ్ ప్రొడక్ట్స్ అనేవి చాలా మంచి నాణ్యత గలవి మనకు అందుబాటు ధరలో ఉన్నాయని, ఈ ప్రొడక్ట్స్ ని ప్రతి ఒక్కరు వాడి తన నాణ్యతను తెలుసుకున్న తర్వాత మరొకరికి సూచిస్తే వాడమని చెప్పినందుకు కంపెనీ నుండి మనకు కూడా కమిషన్ రూపంలో మనకు ఆదాయం కల్పిస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఈ వేస్టేజ్ ప్రొడక్ట్స్ ని వాడాలని అతను సూచిస్తున్నారు. మన భారతదేశ కంపెనీ అన్ని అనుమతులు ఉన్న కంపెనీ అని ఆయన అంటున్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**– రూ.10000/– రూపాయలు అందజేసిన**

**– ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 29(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన ఏర్పుల ఇస్తారి(46) అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ కి తెలియజేయగా వెంటనే స్పందించి నేనున్న అని ముందుకు వచ్చి మృతుడి కుటుంబానికి రూ.10000/– ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కడారి దేవుడు, కూనూరు బక్కులు, మేడి కృష్ణ, బిఎన్ యాదవ్, జెల్ల శ్రీనివాస్, పబ్బు దనంజయ్, కూనూరు వెంకటేష్, గోగు సతీష్, బద్దుల మహేష్, కడారి అభి, ఎస్కే. మొహిన్, తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా 75 వ ఉర్సు షరీఫ్


**– గందోత్సవం పాల్గొన్న భక్తులు**

**– ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు**



దేవరకొండ, మార్చి 29(తీన్మార్ న్యూస్): డిండి మండల కేంద్రంలోని శ్రీ హజరత్ ఖాజయే ఖాజుగా ఖాజా మోహినొద్దీన్ (అజ్మీర్ దర్గా), శ్రీ హజ్రత్ ఖాజా సయ్యద్ షా అమీరొద్దీన్ దర్గా 75వ ఉర్సు గందోత్సవాన్ని శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. డిండి పట్టణంలోని బల్మూరి సైదులు ఇంటి నుండి భక్తి పాటలు నడుమ బయలుదేరిన గంధం స్థానిక మహబూబ్ సుహాని దర్గా వద్ద పాతిహా ఆనందరం దర్గా వద్దకు చేరుకుంది. దర్గాకు దట్టీలు పూలు మాలీదా సమర్పించి భక్తులు తమ మొక్కలను చెల్లించుకున్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో పాటు భక్తులకు ఇఫ్తార్ విందు దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతులు సయ్యద్ షా షర్ఫొదిన్, సైదులు, చాంద్ పాషా, శ్రీధర్, చంద్రయ్య, బాబా, మల్లయ్య, టీ సైదులు, వెంకట్ రెడ్డి, నారయ్య, కర్ణాకర్ రెడ్డి, గంగాధర్, యాదగిరి, రమేష్, మన్నెమ్మ, అన సూయ, పార్వతమ్మ, చిన్నమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తికి రూ.85.50 కోట్లు మంజూరు చేసిన మేఘారెడ్డి





వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 29(తీన్మార్ న్యూస్): వనపర్తిలోని పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి గత ప్రభుత్వంలో మంజూరైన నిధులు సకాలంలో పనులు చేయకపోవడంతో రద్దయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి రద్దైన రూ.85.50 కోట్లను తిరిగి మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులను రోడ్ల అభివృద్ధితో పాటు పాలిటెక్నిక్ భవనం, బాలుర, బాలికల వసతి గృహాల ఏర్పాటుకు ఖర్చు చేస్తామన్నారు.

# గుడ్ ఫ్రైడే ఘనంగా నిర్వహణ





నేరేడుచర్ల, మార్చి 29(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ రామాపురం నందు ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకను నిర్వహించారు. ఏసుక్రీస్తు స్లివను మోసే కార్యక్రమం నేరేడ్చర్ల నుండి శాంతినగర్ మీదుగా రామాపురం గ్రామంలో 14 స్థలాల స్లీవ మార్గాన్ని క్రైస్తవ సోదరులందరూ ఉపవాస దీక్షతో భక్తి ప్రపత్తులతో శాంతియుతంగా నిర్వహించారు.

విచారణ గురువులు ఫాదర్ సాగర్ రాజు, యేసుక్రీస్తు మానవాళి పాపాల కొరకు తన రక్తాన్ని చిందించి కల్వరిలో శిలువపై తన ప్రాణాలు అర్పించాడని దానికి చిహ్నంగా మనం గుడ్ ఫ్రైడే వేడుకను జరుపుకుంటున్నామని పవిత్రమైన ఈ శుక్రవారం రోజు నుండి అందరూ సోదరి ప్రేమ కలిగి ఉండాలని శాంతియుతమైన జీవితాన్ని జీవించాలని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, ఏసుక్రీస్తు చూపించిన శాంతియుత మార్గంలో జీవించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో క్రైస్తవ గుడి పెద్దలు చింతమల సైదులు, వేముల ఫ్రాన్సిస్ పాశం లూకాస్, గందమల్ల పాపయ్య, కొమ్మారెడ్డి ప్రకాష్ రెడ్డి, పసల భర్థలోము, కొదమ గుండ్ల బాలస్వామి, కొదమగుండ్ల శ్రీను, వేముల రవి, వేముల వినోద్ మరియు రామాపురం క్రైస్తవ సహోదరీ సహోదరులు పాల్గొన్నారు.

# వృధాగా మిషన్ భగీరథ నీరు



**– పట్టించుకోని అధికారులు**

**– తాగడానికి నీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు**

ఆత్మకూరు, మార్చి 29(తీన్మార్ న్యూస్): మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో స్థానిక వాటర్ ట్యాంక్ దగ్గర వృధాగా మిషన్ భగీరథ నీళ్లు వృధాగా పారుతున్నాయి. ఎండాకాలం దృష్ట్యా నీళ్లు లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కానీ వృధాగా మిషన్ భగీరథ నీళ్లు పారుతున్నాయి కాబట్టి అధికారులు స్పందించి తక్షణమే మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఫ్రీజర్ బాక్స్ డొనేషన్

**– చేసిన ఓజోన్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు**



నేరేడుచర్ల, మార్చి 29(తీన్మార్ న్యూస్): హుజూర్నగర్ నియోజకవర్గ ఓజోన్ లో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు సామాజిక స్వచ్ఛంద సంస్థల ద్వారా బడుగు బలహీన వర్గాలు ప్రజల విద్యా, వైద్య ఆర్థికంగా దేవాలయాలు, చర్చి మసీదులు, తనకు తోచిన సహాయాన్ని అందిస్తున్న అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి నేరేడుచర్ల పెద్ద మసీదుకి ఫ్రీజర్ బాక్స్ డొనేట్ చేశారు. నేరేడుచర్ల మసీదు సభ్యులందరూ ధన్యవాదాలు తెలియజేశారు. రఘు కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని వారు కోరుకున్న మసీద్ సభ్యులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి

**– సీఐ కొండలరావు**

**– గ్రామ గ్రామాన ప్రజలు గస్తీ నిర్వహించడం అభినందనీయం**



రాజపేట, మార్చి 29(తీన్మార్ న్యూస్): ప్రజలు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు అన్నారు. గురువారం రాత్రి రాజపేట మండల కేంద్రంలో మండల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అపరిచితుడు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని, ఇంటికి తాళం వేసి ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తే ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వాలని, ఆ సమయంలో విలువైన వస్తువులను నగదును ఇంట్లో పెట్టుకోవడం శ్రేయస్కరం కాదన్నారు.


దుకాణం యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలలో యువకులు, గ్రామస్తులు, వ్యాపారులు రాత్రి వేళలో గస్తీ చేయడం అభినందనీయమని దీంతో మండలంలో దొంగతనాలు జరగడంలేదని మరో మూడు నెలల పాటు తప్పకుండా గస్తీ నిర్వహించాలని కోరారు. గ్రామస్తులతో గస్తీలు నిర్వహించడం, అర్ధరాత్రి వేళలో అన్ని గ్రామాలలో పోలీసు సిబ్బందితో కలిసి పెట్రోలియం నిర్వహించడం పట్ల ఎస్సై సుధాకర్ రెడ్డిని అభినందించారు. ఎలాంటి సమస్యలు వచ్చినా రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి అందుబాటులో ఉంటారని ఇతర పోలీసు సిబ్బందితో వెంటనే స్పందిస్తారని చెప్పారు. పిల్లలకి, డ్రైవింగ్ లేని వారికి వాహనాలను ఇవ్వద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం అంధజేత

**– గొప్ప మనసు చాటుకున్న పగడాల కనకయ్య**

**–మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు**

యాచారం, మార్చి 29(తీన్మార్ న్యూస్): బాధిత కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం అందజేసి పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు తన గొప్ప మనసును చాటుకున్నారు. యాచారం మండలం, మాల్ గ్రామానికి చెందిన గొల్లపల్లి పరమేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. సహచరుల ద్వారా సమాచారం అందుకున్న పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు గొల్లపల్లి పరమేష్ గౌడ్ కుటుంబానికి తన సహాయాన్ని అందించారు.బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తుకు పరమేష్ కుటుంబ సభ్యులు, స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద అని తెలుసుకొని వెంటనే స్పందించే పగడాల ముత్తు మరెన్నో సేవలు చెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ యొక్క



కార్యక్రమం లో మందడి హరీష్ రెడ్డి, సిద్ధగోని శ్రీకాంత్, మించ రమేష్, బాధితుని కుటుంబ సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటనని విజయవంతం చేయండి

**– రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**



యాచారం, మార్చి 29(తీన్మార్ న్యూస్): నేడు యాచారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటనని విజయవంతం చేయాలి అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. మధ్యాహ్నము 12 గంటలకు యాచారం మండల కేంద్రమంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ తిరుమలేశుని గుట్టకొండ వద్ద జరుగుత్తున్నటువంటి శ్రీ పద్మావతి అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం జరుగుతున్నది. అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి వస్తున్నారు. కావున రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, స్థానిక యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులూ ప్రజా ప్రతినిథులు మాజీ ప్రజా ప్రతినిథులు యూత్ కాంగ్రెస్ నాయకులూ అన్ని అనుబంధ సంఘాల నాయకులందరూ ఈ యొక్క దైవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి అన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





ఆత్మకూర్, మార్చి 29(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, కేంద్రంలోని మున్సిపాలిటీలో యూత్ టౌన్ అధ్యక్షులు రఫీ నూతన గృహప్రవేశం ప్రారంభోత్సవం ఉత్సవానికి ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం రఫిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు భోజనం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఆర్ పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, వనపర్తి జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్, టౌన్ అధ్యక్షులు నల్గొండ శీను, మండల మైనార్టీ అధ్యక్షులు ఏ.చోట హుస్సేన్ మియా, మొగిలి గంగాధర్ గౌడ్, రామ లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, జంగం వెంకటేష్, ఎస్టిడి శీను, గడ్డం శ్రీనివాసులు, షబ్బీర్ వెంకటన్న,గంగాధర్, అజ్మతుల్లా షంషీర్, సాయి, రఘు, నాగేష్ రఘు గౌడ్ .కాంగ్రెస్ ఆత్మకూరు మండల్ ముఖ్య నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపాన్ పేట లో ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





ఆత్మకూర్, మార్చి 29(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మక్తల్ నియోజకవర్గం, మదనాపురం మండలం, గోపాన్ పేట గ్రామంలో బండలయ్య స్వామి ఉర్సు షరీఫ్ ఉత్సవాలు లో బండలయ్య స్వామి వారిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శ్రీవారిని దర్శించుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో టిపీసీసీ గౌడ సంఘం అధ్యక్షుడు నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఆర్ పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, ఉర్సు కమిటీ అధ్యక్షులు ఎండి బషీర్, వనపర్తి జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్, టౌన్ అధ్యక్షులు నల్గొండ శీను, మండల మైనార్టీ అధ్యక్షులు ఏ.చోట హుస్సేన్ మియా, మొగిలి గంగాధర్ గౌడ్, రామ లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**– చేసిన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 29(తీన్మార్ న్యూస్): బాధితురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉ ంటుందని వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకీ వెంకటేష్ చెప్పారు. గురువారం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కు చెందిన కొంకలి చెన్నమ్మ(60) అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఆదేశాలతో ఆర్థిక సాయంఅందించి, భరోసానిచ్చిహోపరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు, దేవరాజ్



యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, పుల్లయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయి యాదాద్రి సేవాశ్రమం నాల్గవ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి

**– అధ్యక్షులు దెబ్బడి అశోక్**

**– ప్రధాన కార్యదర్శి జేవై శెట్టి**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 29 (తీన్మార్ న్యూస్): జిల్లోని చౌటుప్పల్ మండలం, పెద్ద కొండూరు గ్రామంలోని వృద్ధాశ్రమం లో శనివారం జరిగే సాయి యాదాద్రి సేవాశ్రమం నాల్గవ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సేవాశ్రమం అధ్యక్షులు దెబ్బడి అశోక్, ప్రధాన కార్యదర్శి జేవై.శెట్టి లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి యాదాద్రి సేవాశ్రమం నాలుగు వసంతాలు పూర్తి చేసుకోని ఐదవ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వారు దాతలకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని నిరాశ్రయు లైన వృద్ధులకు ఆశ్రయం కల్పించి, నిరుపేదలైన విద్యార్థులకు చేయూత నందించి సేవలందిస్తున్నామన్నారు. శనివారం ఉదయం తొమ్మిది గంటలకు భగవద్గీత పారాయణం, పదకొండు గంటలకు వికలాంగులకు నిత్యావసర వస్తువులు, ఔషదాలు, మరియు దుప్పట్ల పంపిణీ, మధ్యాహ్నం పన్నెండు గంటలకు ఎలక్ట్రానిక్, మరియు ప్రింట్ మీడియా మిత్రులకు ప్రమాద భీమా పత్రాలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామ ప్రజలు, అభిమానులు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

ఆత్మకూరు, మార్చి 29(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న యంగల్ ప్రదీప్ కుమార్ కుటుంబానికి భరోసా ఇచ్చిన మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రెండు సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ప్రదీప్ కుమార్ కు రెండు కిడ్నీలు చెడిపోగా అంతేగాక వీరికి ముగ్గురు సంతానం వారిలో తన చిన్న కుమార్తెకు హార్ట్ సర్జరీ చేపించి మూడు సంవత్సరాలు కావస్తుండగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబం అదే సమయంలో మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా తమ సమస్యను తెలియజేయడంతో రహమతుల్లా మక్తల్ శాసనసభ్యులువాకిటి శ్రీహరి దృష్టికి తీసుకు వెళ్లగా అప్పుడు ఎమ్మెల్యే సహృదయంతో స్పందించి ప్రదీప్ కుమార్ భవాని దంపతులకు అండగా నిలుస్తానని తెలియజేశారు. అంతేకాక డిగ్రీ అర్హత గల భవానికి అంగన్వాడి జాబ్ ను ఇప్పిస్తున్నట్లు తెలియజేశారు.



# భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల గెలుపు ఖాయం

**– ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి**



రామన్నపేట, మార్చి 29(తీన్మార్ న్యూస్): భువనగిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని రామన్నపేట మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తధ్యమన్నారు భువనగిరి పార్లమెంట్ పరిధిలో నకిరేకల్ నియోజకవర్గంలో డైనమిక్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త కష్టపడి లక్ష మెజార్టీతో గెలుపు సాధిస్తామని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటీపాముల పెద్దులు తదితరులు ఉన్నారు.

# నూతన ఎయిర్టెల్ ఆఫీస్ ను ప్రారంభం





ఆత్మకూర్, మార్చి 29(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం కేంద్రంలోని నూతన ఎయిర్టెల్ ఆఫీసును శుక్రవారం రోజు స్థానిక మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్, ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీసర్ చిన్న జడ్పీఎమ్ శ్రీకాంత్, జెడ్ఎస్ఎం మీర్జా ఆలీ, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఆర్ పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, వనపర్తి జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్, టౌన్ అధ్యక్షులు నల్గొండ శీను, మండల మైనార్టీ అధ్యక్షులు ఏ.చోట హుస్సేన్ మియా, మొగిలి గంగాధర్ గౌడ్, రామ లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, జంగం వెంకటేష్, ఎస్టిడి శీను, గడ్డం శ్రీనివాసులు, షబ్బీర్, వెంకటన్న, గంగాధర్, అజ్మతుల్లా, షంషీర్, సాయి, రఘు, నాగేష్, రఘు గౌడ్, కాంగ్రెస్ ఆత్మకూరు మండల్ ముఖ్య నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు, సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వివాహ ఆహ్వానం

**– పత్రిక అందజేసిన సట్టు తిరుమలేష్**

రాజాపేట, మార్చి 29(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష్ కుమారుడు భరద్వాజ్ వివాహ ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అందజేశారు. వచ్చే నెల మూడో తేదీన జనగామలో జరిగే వివాహానికి తప్పకుండా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, గణేష్ నాయక్, రాజపేట మండల సీనియర్ జర్నలిస్ట్ ఉప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో ఆగర్భ శ్రీమంతుడికి.. భూగర్భ గని కార్మికుడికి మధ్య పోటీ: బాల్క సుమన్



మందమర్రి: బీఆర్ఎస్‌ను కుటుంబ పాలన అని విమర్శించిన ఎమ్మెల్యే వివేక్.. తన కుటుంబంలో ఇద్దరికి ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన కాదా అని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రశ్నించారు.

ఆస్తులను కాపాడుకునేందుకే ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా వివేక్ కుటుంబం పార్టీలు మారుతూ అధికారం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి ఎంపీ నియోజకవర్గంలోని మందమర్రిలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి బాల్కసుమన్ ప్రచారం నిర్వహించారు. గత 50 ఏండ్లుగా వివేక్ కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తే ఈ ప్రాంతంలో ఒక్క ఫ్యాక్టరీ కూడా పెట్టలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది ఆగర్భ శ్రీమంతుడికి, భూగర్భ గని కార్మికుడికి మధ్య జరుగుతున్న పోటీ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందరని విమర్శించారు.

రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తనకు సింగరేణి బొగ్గు కార్మికుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. ఎన్నికలు రాగానే వలస పక్షులు వస్తుంటారని, తాము గెలవడానికి గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థిది వారసత్వ రాజకీయమని, గత 50 ఏండ్లుగా పదవులు అనువిస్తూ వివేక్ కుటుంబం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వాళ్ల ఆస్తుల రక్షణకు ఎన్ని పార్టీలైనా మారుతారని, ఎన్నికల్లో గెలిస్తే ప్రజల మధ్య ఉండకుడా.. వ్యాపారాలు, పరిశ్రమలు చూసుకుంటూ హైదరాబాద్‌లో ఉంటారని విమర్శించారు.

# నీతి, నిజాయితిపై పుట్ట మాట్లాడటం హాస్యాస్పదం

**– బీఆర్ఎస్ పాలనలో అవినీతి.. కాంగ్రెస్ పాలనలో సంక్షేమం**

**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య**



మల్హార్ రావు: నీతి, నిజాయితీపై పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. గురువారం తాడిచెర్ల పిఏసిఎస్ సొసైటీ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు బుధవారం మదుకర్ మాట్లాడిన అవాస్తవ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 2014 నుంచి 2018 బీఆర్ఎస్ పాలనలో దళితులపై దాడులు, హత్యలు,అవినీతి జరిగాయని, తమ నాయకుడు దుద్దిళ్ల శ్రీదర్ బాబు 25 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఏనాడైనా ఇలాంటి సంఘటనలు జరిగాయని ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలనలో ప్రజా సంక్షేమ, ప్రజాపాలన కొనసాగితే, బీఆర్ఏఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు,హత్యలు కొనసాగినట్లుగా ఆరోపించారు.రెండేళ్ల క్రితం మండలంలో కొన్ని గ్రామాల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని తాడిచెర్ల సొసైటీలో విక్రయిస్తే ధాన్యం డబ్బులు సకాలంలో ఇవ్వకపోవడంతో రైతులు పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేశామని గుర్తు చేశారు.రైతులు ధాన్యం సొమ్ము విషయంలో పిఏసిఎస్ చైర్మన్ రామారావు అవినీతికి పాల్పడిన నేపథ్యంలో సొసైటీ ఉన్నతాధికారులు 51వ విచారణ చేపట్టి సస్పెన్షన్ చేసింది నిజం కాదని ప్రశ్నించారు.. రైతులతో తాము ధర్నాలు చేసిన క్రమంలో రైతులకు చెక్కులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంత అవినీతికి పాల్పడిన చైర్మన్ రామారావు, కొందరు బిఆర్ఎస్ డైరెక్టర్లు నిజాయితీ పరులని,వారికి పుట్ట పాదాభివందనం చేస్తాం అనడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలు చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, రమేష్, సమ్మక్క, కాంగ్రెస్ నాయకులు గడ్డం క్రాంతి, చెంద్రయ్య, రావుల ఆంజనేయులు, ప్రభాకర్, బొబ్బిలి రాజు గౌడ్, మేనం సతీష్, మదు పాల్గొన్నారు.

# కోడ్ ముగిశాకే గురుకుల పోస్టింగులు.. సర్వీస్‌లో ఇబ్బందులు లేకుండా ఉండేందుకే..!

**ఇప్పటికే 8,705 మంది అభ్యర్థులకు నియామకపత్రాలు**

**దివ్యాంగుల కోటా, కొన్ని జిల్లాల పత్రాల పెండింగ్**

**ఎన్నికలు ముగిశాకే వారికీ అలాట్‌మెంట్ లెటర్లు**

**ఆ తర్వాతే అందరికీ పోస్టింగ్స్: ట్రిబ్ అధికారుల వెల్లడి**



హైదరాబాద్: గురుకుల నియామకపత్రాలు అందుకొని పోస్టింగ్ ఆర్డర్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభ్యర్థుల అయోమయానికి తెరపడింది. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతే పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వనున్నట్టు ట్రిబ్ (తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాసంస్థల నియామక బోర్డు) స్పష్టం చేసింది. దీంతో పోస్టింగ్ ఆర్డర్‌పై ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు ఊరట లభించింది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో 9 క్యాటగిరీల్లో మొత్తంగా 9,210 పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టిన ట్రిబ్ ఇటీవలే అందులో 8,708 పోస్టులకు ఫలితాలను ప్రకటించింది. 8,304 పోస్టులను భర్తీ చేసింది. డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ, పీడీ, లైబ్రేరియన్ క్యాటగిరీల్లో ఎంపికైన అభ్యర్థులను సొసైటీలకు కేటాయిస్తూ నియామక పత్రాలను సీఎం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గత నెల 15న ఒకదఫా, ఈ నెల 4న మరో దఫా ఎల్బీ స్టేడియం వేదికగా అందజేసింది. అలాట్‌మెంట్ ఆర్డర్లు అందుకున్న అభ్యర్థులు తమకు కేటాయించిన సొసైటీల్లో రిపోర్టు చేస్తే అక్కడ మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆలస్యమవుతున్నాకొద్దీ ఆ ప్రక్రియను చేపట్టకపోవడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ లోగా లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చిపడింది. ఈ కోడ్ ముగిసిన అనంతరమే అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్స్‌ను అందజేస్తామని, అభ్యర్థులు అపోహాలను, వదంతులను నమ్మవద్దని ట్రిబ్ అధికారులు తాజాగా వెల్లడించారు. దీంతో గురుకుల అభ్యర్థులకు ప్రస్తుతం భరోసా లభించింది.

**అభ్యర్థులందరికీ ఒకేసారి పోస్టింగ్ ఆర్డర్లు**

ట్రిబ్ అన్ని పోస్టుల అభ్యర్థులకు ఒకేసారి పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వాలని నిర్ణయించింది. తుది జాబితాను ప్రకటించినా వారిలో కొందరికి అలాట్‌మెంట్ ఆర్డర్లను ఇవ్వలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు, రంగారెడ్డి జిల్లాలోని అభ్యర్థులకు నియామకపత్రాలను ఇవ్వలేదు. ఆ కోడ్ ప్రస్తుతం కొనసాగుతుండగానే సాధారణ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దివ్యాంగ కోటా అభ్యర్థుల నియామక ప్రక్రియ కూడా పూర్తికాలేదు.

ఇటీవలే వారి వైద్య పరీక్షలను పూర్తిచేసినా అలాట్‌మెంట్ ఆర్డర్లను ఇవ్వలేదు. వారందరినీ సొసైటీలకు అలాట్ చేయాల్సి ఉన్నది. ఆ తర్వాతే అందరికీ ఒకేసారి సొసైటీలు పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చే ప్రక్రియను మొదలు పెట్టనున్నాయి. లేదంటే ఇప్పటికే నియామకమైన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇస్తే తదుపరి అలాట్‌మెంట్ పొందే అభ్యర్థులు సర్వీస్‌లో జూనియర్లుగా పడే ప్రమాదమున్నది. వారికి ప్రమోషన్లలో ఇబ్బందికరంగా మారే అవకాశమున్నది.

# కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా




మల్హార్ రావు: కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదపడినట్లుగా మండల ఎంపిడిఓ శ్యాం సుందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉండగా వాయిదా పడీనట్లుగా తెలిపారు. ప్రజాప్రతినిధులు సమావేశానికి గైహాజరవడంపై ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు.త్వరలోనే సమావేశం నిర్వహించునట్లుగా ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండంపేట ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నాగరాని, ఏఓ సుధాకర్, తాడిచెర్ల సెక్షన్ అధికారి లక్ష్మన్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా వాహనాల తనిఖీ

**ఎస్సై సిహెచ్.తిరుపతి**



కోహెడ: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలను పోలీసులు పకడ్బందీగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో చెక్‌పోస్టలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఎవరైన ఎలాంటి ఆధారాలు లేని నగదు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచెసే వస్తువులను, మాదకద్రవ్యాలను తరలిస్తే చర్యలు తప్పవన్నారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే 50 వేల రూపాయల పైబడి నగదు తరలిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు రమేష్ నాయక్, గంగుల రాజు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి కల్పించాలి

**– పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్**

**– చేనేత జౌళిశాఖ కార్యాలయం ఎదుట వంటా వార్పు**



సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి వస్త్ర పరిశ్రమపై ఆధారపడ్డ కార్మికులందరికీ ప్రభుత్వం వెంటనే ఉపాధి కల్పించాలని తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేనేత జౌళిశాఖ కార్యాలయం ఎదుట వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి సిరిసిల్లలో నెలకొన్న సంక్షోభంతో నేతన్నలు ఉపాధి లేక రోడ్డున పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నేతన్నల సమస్యలను పరిష్కరించాలని పలు దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించి ఉపాధి కల్పించాలని, లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణ, నేతన్నల ఉపాధి కోసం సీఐటీయూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాట కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఎలిగేటి రాజశేఖర్, సిరిమల్ల సత్యం, ఉడుత రవి, ఒగ్గు గణేష్, కుమ్మరి కుంట కిషన్, సబ్బని చంద్రకాంత్, సదానందం, సురేష్, వేణు, రాజు,రవీందర్,సంపత్, సతీష్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ అబ్బవ్వ, సరోజ కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**– పార్టీవ దేహంతో నిరసన, ర్యాలీ**



కంటేశ్వర్: తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గైని రాజమణి ఆధ్వర్యంలో ప్రమాదంలో చనిపోయిన ఆశ వర్కర్ లు అబ్బవ్వ, సరోజ ల పార్థివ దేహాల సందర్శన కోసం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు తరలివచ్చారు. అనంతరం ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గైనీ రాజమణి మాట్లాడుతూ..

ఆశ వర్కర్ల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పని భారం మోపడం తప్ప సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని అన్నారు. అబ్బవ్వ, సరోజ ల కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియ చెల్లించాలని, డిమాండ్ చేశారు. ఆశాలకు కనీస వేతనం రూ. 21000 ఫిక్స్ వేతనం చెల్లించాలని, పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రేణుక, సుకన్య, శాంతి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత శాఖ మంత్రి నీ కలిసిన జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గాడిపెల్లి శ్రవణ్ కుమార్



రాజపేట, మార్చి 29(తీన్మార్ న్యూస్): మండలంలోని రఘునాధపురం తాజా మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ శుక్రవారం హైదరాబాదులో చేనేత శాఖ మాత్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి చేనేత శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల చేనేత మరియు పవర్ లూమ్స్ పథకాల గురించి వినతి పత్రం అందజేశారు. గత ఐదు నెలలుగా చేనేత మిత్ర పథకం చేనేత కార్మికులకు డబ్బులు పడలేదని, గత నాలుగు నెలల నుండి త్రీఫ్ట్ పథకం కింద లబ్ధిదారులు వారి వాటాను వారి ఖాతాలో జమ చేసినప్పటికీ ప్రభుత్వం వాటా డబ్బులు నేటి వరకు వారి ఖాతాలలో జమ చేయలేదు మరియు చేనేత ఇన్సూరెన్స్ పథకం వచ్చే ఆగస్టు తో ముగుస్తుందని కనుక ఇన్సూరెన్స్ ప్రీమియం డబ్బులు విడుదల చేయాలని కోరారు. చేనేత కుటీర పరిశ్రమ పవర్లూమ్ వారికి ఉచిత కరెంటు ఇవ్వాలని చేనేత మరియు మర మగ్గాల వారికి వారి పనికి అనుగుణంగా ఇల్లు నిర్మించుకోవడానికి పది లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీగా ఇవ్వాలని తమిళనాడు మాదిరిగా కొత్త పవర్ లూమ్ లో అనుబంధ పరికరాలు కొనుగోలు చేసిన వారికి 50% సబ్సిడీ ఇవ్వాలని కోరారు. బతుకమ్మ చీరలు మంచి నాణ్యత గలవి మరమగ్గాల వారితో తయారు చేయించి వారికి ఉపాధి కల్పించ గలరని కోరడమైనది అన్ని ప్రభుత్వ శాఖల వారు చేనేత మరియు మరమగ్గాలపై తయారుచేసిన వస్త్రాలను వినియోగించాలని జీవో విడుదల చేసి అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం, తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్, జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి బింగి వైకుంఠం, జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాతపల్లి మైనార్టీ సోదరులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

**– ఎంఐఎం మండల ప్రెసిడెంట్ ఎండీ అఫ్రోజ్**



పెబ్బేరు, మార్చి 29(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, పాతపల్లి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలో నివాసం ఉంటున్న మైనార్టీ కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో సేవ చేయడమే దైవ ప్రార్థనకు నిరసనమని సేవ చేయడం ద్వారా అని ఆ అల్లా ఆశీస్సులు లభిస్తాయని ఎండి అఫ్రోజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని పాతపల్లి గ్రామ నాయకులు ఎం.నాగేష్ నాయుడు, చంద్రశేఖర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి గౌస్, పెబ్బేరు ఎంఐఎం పార్టీ జనరల్ సెక్రెటరీ అరిఫ్, జాయింట్ సెక్రటరీ అమెర్, సమీర్, ఇర్ఫాన్, ముజాఫర్, మసూమ్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగమయుడు క్రీస్తు

**– తాడిచెర్లలో ఘనంగా గుడ్ ఫ్రై డే**

**– చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు**



మల్హర్ రావు: మండల కేంద్రమైనా తాడిచెర్ల ప్రార్థన మందిరాల్లో శుక్రవారం గుడ్ ఫ్రీడే వేడుకలు ఘనంగా క్రైస్తవ సోదర, సోదరీమణులు అంగరంవైభవంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువపై ప్రాణాలర్పించిన రోజును గుడ్ ఫ్రీడే గా జరుపుకుంటారని పాస్టర్ సుబాకర్ వివరించారు. మానవాళి చేసిన పాపాలకు ప్రయాచిత్తంగా తన ప్రాణాలను సిలువపై పణంగా పెట్టిన త్యాగమయుడు ఏసుక్రీస్తుని కొనియాడారు. జీసస్ సిలువపై వేలాడదీసిన రోజు శుక్రవారం కావడంతో గాడ్స్ ఫ్రీడే గా జరుపుకుంటారని కాబట్టి ఆపదం నుంచే గుడ్ ఫ్రీడే వచ్చినట్లుగా తెలిపారు. శత్రువులను కూడా ప్రేమతో క్షమించాలని బోధించిన మహానియుడిగా, ప్రేమమూర్తిగా, లోక రక్షకుడిగా క్రైస్తవ సోదరి,సోదరులు ఏసుక్రీస్తును ప్రార్థించారు. చర్చిల్లో ప్రార్థనలు చేస్తూ, ఉపవాసం ఉంటూ యేసుక్రీస్తును తలచుకుంటూ 33 సార్లు గంట మోగించి పాపాల నుంచి క్షమాపణ కోరుతూ ప్రయచ్చిత్తంగా 40 రోజులపాటు ఉపవాస దీక్షను శుక్రవారం ముగించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరి, సోదరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల పిఏసిఎస్ సొసైటీని అవినీతిగా మార్చిన ఘనత రామారావుదే

**– తాడిచెర్ల పిఏసీఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు ఆరోపణ**



మల్హర్ రావు: మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని నాలుగేళ్లలో అవినీతి సొసైటీగా మార్చిన ఘనత తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావుదేని వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు ఆరోపించారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు నాలుగేళ్లలో సొసైటీని ఎలాంటి అభివృద్ధి చేయకపోగా అవినితికి పాల్పడి సస్పెన్షన్ అయిన రామారావు తోపాటు పలువు డైరెక్టర్లను పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ అభినందించడం దేనికి నిదర్శమో చెప్పాలన్నారు. తాను కాంగ్రెస్ పార్టీకి అమ్ముడు పోయానని మాట్లాడటం సరికాదని, పార్టీలు మారడం మీ తరువాతే ఎవరైనని తెలిపారు. అవినీతి చైర్మన్ దించడానికే సొసైటీలో ఉన్న రైతుల కోరిక మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరి అవిశ్వాసం పెట్టడం జరిగిందన్నారు. పిఏసిఎస్ కార్యాలయనికి నాలుగేళ్ల క్రితం లాకర్ వస్తే నేటికి వాడుకంలోకి తీసుకరాలేదన్నారు. కార్యాలయంలో మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, మౌలిక వసతుల ఏర్పాటులో చైర్మన్ రామారావు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.జెడ్పి చైర్మన్ స్థాయికి దిగి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, బానోతు సమ్మక్క, కాంగ్రెస్ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్,మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, చెంద్రయ్య, ప్రభాకర్, బొబ్బిలి రాజు,రాగం రమేష్ పాల్గొన్నారు.

# ఉపాది కూలిలకు రూ.28 పెంపు

**– ఏప్రిల్ 1 నుంచి అమలు**

**– మండలంలో 11,079 వేల మంది కూలీలకు లబ్ది**



మల్హర్ రావు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఈ వేసవి నుంచి కూలి పెరగనుంది.వచ్చే నెల 1వ తేదీ నుంచి కొత్త వేతనం అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో రోజుకు రూ 272 అందుతున్న కూలి రూ.300 కు పెరగనుంది.ఈ నిర్ణయంతో మండలంలో 11,079 వేల మంది కూలీలకు లబ్ది చేకూరనుంది.అయితే కూలీలకు మూడేళ్ళుగా వేసవి భత్యం ఇవ్వకపోగా ఈసారి కూలి పెంపుతో సరిపెట్టారు.

**లక్ష్యాలను నిర్దేశిస్తున్న కేంద్రం..**

ఉపాధిహామీ పథకం నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చింది.ఇప్పటికే సాఫ్ట్ వేర్ ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుని పనిదినాల లక్ష్యాలు కేటాయింపులను పర్యవేక్షిస్తుంది. పనులకు వచ్చే కూలీల సంఖ్య ఆధారంగా గ్రామం, మండలం, జిల్లా లక్ష్యాలను నిర్దేశిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని పనిదినాలు పెంచేది.మూడేళ్ళుగా ఈ లక్ష్యాల మేరకు కూలీలకు పనులు కల్పిస్తున్నారు.

ఉపాధిహామీ పథకంలో మార్పు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం ఏటా మాదిరిగానే 2024–25 ఆర్థిక సంవత్సరానికి కూలీల వేతనాలు పెంచుతూ నిర్ణయించింది.ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలో రూ.28 కు పెంచింది.గత సంవత్సరం రూ.15 మాత్రమే పెంచగా ఈసారి ఇంకాస్త ఎక్కువ పెంచగా కొత్త వేతనం ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు కానుంది.

# స్వచ్ఛత వైపు ఒక్క అడుగు..




రాంనగర్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటి కమిషనర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ ఆదేశానుసారం "స్వచ్ఛత వైపు ఒక్క అడుగు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశుభ్రత ముద్దు – చెత్తవద్దు, చెత్త ఉంటే రోగం – లేకుంటే ఆరోగ్యం , చెత్తని రోడ్లపై వేయకండి – స్వచ్ఛ ఆటో లో వేయండి అనే స్లొగన్స్ తో ghmc సానిటరీ వర్కర్స్ ముషీరాబాద్ పరిధిలోని రాంనగర్ , అడిక్మెట్ , విద్యనగర్ లో ప్రజలకు అవర్నెస్ కల్పించే విధంగా ర్యాలీ జరిపారు. హైదరాబాద్ పలు చోట్ల (Garbage Vulnerable Points) పాయింట్స్ వున్నాయి.నివాసం ఉంటున్న ప్రజలు చెత్తని తీసుకువచ్చి రోడ్డు పక్కనే వున్న ఈ పాయింట్స్ లలో వేస్తున్నారు. దీని వలన హాని కరమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెత్త రహిత మహానగరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టారు . ప్రజలు వారి వీధుల్లోకి ఇండ్ల దగ్గరకు వస్తున్న స్వచ్ఛ ఆటోలకు చెత్తని ఇవ్వాల్సిందిగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ ర్యాలీలో 50 మంది వర్కర్లు , శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సిబ్బంది , శానిటరీ సూపర్ వైజర్ వి.గోవర్ధన్ (%బూ%) పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, మార్చి 29(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం, పిన్నంచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల సత్యన్న కుమారుడు వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన నూతన వధూవరులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు పరమేష్ రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# బిగిస్తున్న ఉచ్చు

**ఫోన్‌ట్యాపింగ్ కేసులో మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, సీఐ గట్టుమల్లును**

**– అదుపులోకి తీసుకున్న స్పెషల్ టీమ్**

**– రాధాకిషన్‌రావు అరెస్ట్**



హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితులైన హైదరాబాద్ మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును గురువారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు, రాచకొండ కమిషనరేట్ ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లును ప్రత్యేక దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఈ కేసు వెలుగు చూడగానే.. మాజీ డీసీపీ రాధాకిషన్ రావు అమెరికాకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. అయితే, రాధాకిషన్‌రావు ఆచూకీ కోసం పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులను జారీ చేసిన నేపథ్యంలో బుధవారం రాత్రి నాటకీయంగా అమెరికా నుంచి తన నివాసానికి చేరుకున్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న స్పెషల్ టీమ్ పోలీసులు రాత్రి రాధాకిషన్‌రావు నివాసానికి వెళ్లి విచారణకు హాజరు కావాలని నోటీసులిచ్చారు. అదే సమయంలో మరో అనుమానితుడు ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లు నివాసానికి వెళ్లి విచారణకు హాజరు కావాలని నోటీసులిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు అధికారులు గురువారం ఉదయం బంజారాహిల్స్‌లోని స్పెషల్ టీం కార్యాలయానికి చేరుకున్నారు.

దాంతో వారిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నట్లు వారికి దర్యాప్తు అధికారులు ప్రకటించినట్లు సమాచారం. అలాగే, ప్రణీత్‌రావు డ్రైవర్‌ను కూడా స్పెషల్ టీం అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నది. ముఖ్యంగా, మాజీ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు రాధాకిషన్‌రావు, గట్టుమల్లులు సైతం ప్రతిపక్ష రాజకీయ ప్రముఖులతో పాటు ప్రముఖ వ్యాపారులకు సంబంధించిన ఫోన్లను ట్యాపింగ్ చేసి బెదిరింపు చర్యలు, డబ్బులు దండుకోవటం వంటి చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. దీంతో, ఆ దిశగానే స్పెషల్ టీం అధికారులు ఈ ఇద్దరు ఆఫీసర్లను విచారిస్తున్నట్లు సమాచారం. తమ వద్ద అప్పటి వరకు సేకరించిన కొన్ని ఆధారాలను ముందు పెట్టి మరీ ఈ ఇద్దరు అధికారులను స్పెషల్ టీం ఆఫీసర్లు ప్రశ్నించినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా, ప్రణీత్‌రావు ఇచ్చిన అనేక ఆధారాలు.. ఈ ఇద్దరు అధికారుల పాత్ర ఉన్నట్లు కూడా రూఢ అవుతున్నట్లు స్పెషల్ టీమ్ అధికారులు భావిస్తున్నారు. అలాగే, ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించిన సాంకేతిక పరికరాలను ధ్వంసం చేయటంలోనూ వీరిచ్చిన ఆదేశాలు కూడా పని చేశాయనీ, అదే సమయంలో ప్రణీత్‌రావు డ్రైవర్ కూడా ఈ ఆధారాలను ధ్వంసం చేయటంలో కీలక పాత్ర వహించాడని అధికారులు అనుమానిస్తున్నారు. మొత్తమ్మీద, ప్రభాకర్‌రావును విచారిస్తే మరిన్ని ఆధారాలు ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించినవి బయటపడతాయని స్పెషల్ టీం భావిస్తున్నది. ఇప్పటికే అరెస్టైన ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, డీఎస్పీ ప్రణీత్‌రావులలో ఇద్దరు అదనపు ఎస్పీలను మాత్రమే విచారించటానికి నాంపల్లి కోర్టు గురువారం అనుమతించింది. వారం పాటు వీరిని కస్టడీకి ఇవ్వాలని పంజాగుట్ట పోలీసులు కోరగా.. కేవలం ఐదు రోజులు మాత్రమే కస్టడీకిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అయితే, ప్రణీత్‌రావును కస్టడీకివ్వటానికి మాత్రం కోర్టు నిరాకరించింది. వీరిని శుక్రవారం నుంచి ఏప్రిల్ 2 వరకు పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించనున్నారు. ఇప్పటికే అదుపులో ఉన్న రాధాకిషన్‌రావు, గట్టుమల్లుతో పాటు ఈ ఇద్దరు అదనపు ఎస్పీలను కూడా కలిపి విచారించే అవకాశమున్నదని తెలుస్తున్నది. మరోవైపు, ఈ కేసులో మొదటి ముద్దాయిగా చేర్చబడిన ప్రభాకర్‌రావును ఏ విధంగా అమెరికా నుంచి ఇక్కడకు తీసుకురావాలనే విషయమై సీనియర్ పోలీసు అధికారులు తర్జన, భర్జన పడుతున్నట్టు తెలుస్తున్నది. అవసరమైతే ఇంటర్‌పోల్ సాయాన్ని కూడా తీసుకోవాలని యోచిస్తున్నట్టు సమాచారం.

# ఫుడ్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం

**– అగ్నికి ఆహుతైన కంపెనీ, భారీగా ఆస్తి నష్టం**

**– తప్పిన ప్రాణం నష్టం**

**– ఖానాపూర్‌లోని కార్ల గోదాంలోనూ అగ్ని ప్రమాదం**

**– 25 కార్లు దగ్ధం**



రాజేంద్రనగర్/గండిపేట: కాటేదాన్ పాయల్ ఫుడ్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కాటేదాన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని పాయల్ ఫుడ్ బిస్కెట్ కంపెనీలో గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో కంపెనీ మూడో అంతస్తులో యంత్రం దగ్గర మంటలు వ్యాపించాయి. అక్కడే పని చేస్తున్న కార్మికులు.. గమనించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ మంటలు ఆరకపోగా క్షణాల్లో వ్యాపించాయి. దాంతో కార్మికులందరూ బయటకు పరిగెత్తారు. కార్మికులు.. యాజమాన్యానికి, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. ఐదు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను ఆర్పడానికి తీవ్రంగా శ్రమించారు. సుమారు 6 గంటలు కష్టపడి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో కార్మికులందరూ బయటకు రావడంతో ప్రాణనష్టం తప్పింది. ఘటన జరిగిన సమయంలో కంపెనీలో 50 మంది కార్మికులకుపైగా పని చేస్తున్నారు. మంటల ధాటికి కంపెనీ పూర్తిగా ధ్వంసమైంది. కంపెనీ ఏ క్షణాల్లోనైనా కూలిపోయే ప్రమాదం ఉంది. దాంతో ఆ కంపెనీలోకి ఎవరిని పోలీసులు అనుమతించలేదు. ఈ ఘటనలో కంపెనీకి భారీగా ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారి పూర్ణచంద్రరావు, రాజు పరిశీలించారు. కంపెనీలో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సకాలంలో పని చేయకపోవడమే ఈ భారీ అగ్ని ప్రమాదానికి కారణమని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వరంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. అగ్ని ప్రమాద ఘటన తెలిసిన వెంటనే జైపాల్ రెడ్డి అక్కడికి వెళ్లి కార్మికులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంపెనీ యాజమాన్యం కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదిహేనేండ్ల క్రితం ఏర్పాటు చేసిన కంపెనీలో అప్పుడు అమర్చిన ఫైర్ సేఫ్టీ పరికరాలే ఉండటంతో అవి పనిచేయలేదన్నారు. నైట్‌షిఫ్ట్‌లో తక్కువ మంది కార్మికులు ఉండటంతో వెంటనే బయటకు రాగలిగారని, అదే పగలు జరిగి ఉంటే సుమారు 400 నుంచి 500 మంది కార్మికులు బయటకు రావడానికి అవస్థలు పడాల్సి వచ్చేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి నూతన సేఫ్టీ పరికరాలను అమర్చాలని డిమాండ్ చేశారు.

**కార్ల గోదాంలో అగ్ని ప్రమాదం : 25 కార్లు దహనం**

గండిపేట మండలం ఖానాపూర్‌లోని ఓ కార్ల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 25 కార్లు పూర్తిగా దహనమయ్యాయి. నార్సింగి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్‌లో కార్ల సర్వీస్ సెంటర్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఆ మంటలు గోదాం అంతటా వ్యాపించడంతో అక్కడే ఉన్న 25 కార్లు పూర్తిగా కాలిపోయాయి. గమనించిన నిర్వహకులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. నార్సింగి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కారణాలపై వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# గంజాయి కేసులో.. రాజాసింగ్, ఉప్పు లోకేష్ అరెస్ట్..!



హైదరాబాద్: తెలంగాణలో గంజాయి స్మగ్లర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడిక్కడా తనిఖీలు చేపడుతున్నారు. అనుమానం వచ్చిన వారిని అదుపులోకి తీసుకొని మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారు. అయితే.. ఈ నేపథ్యంలోనే.. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో పరిధిలో 3 కిలోల గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వండర్లా పరిసర ప్రాంతంలో మంగల్పడ్ , దూల్పేట్ ,వివిధ ప్రాంతాల నుండి రాజాసింగ్, ఉప్పు లోకేష్ ఇద్దరు వ్యక్తులు గత కొన్ని రోజుల నుండి వండర్లను అడ్డగా చేసుకొని స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అక్కడి నుండి ఇబ్రహీంపట్నం, కొంగరకలాన్, ఔటర్ రింగ్ రోడ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం మేర నిన్న సాయంత్రం ఇద్దరిని అరెస్టు చేశామని ఆయన వెల్లడించారు.రాజాసింగ్ ను పట్టుకొని విచారించగా ఇంజాపూర్ ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పు లోకేష్ కి గంజాయి తెచ్చిస్తామని అతను చిన్న చిన్న ప్యాకెట్లు చేసి విద్యార్థులకు అమ్ముతున్నారని తెలిపారని తెలిపారు. ఆశిష్ సింగ్, బీమా భాయ్, అనే వ్యక్తుల నుంచి కేజీ గంజాయి పదివేల రూపాయలు ధరకు కొని హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న కాలేజీలకు గ్రామాలలో ఉండే కొంతమంది విద్యార్థులకు 50 గ్రాముల చొప్పున ప్యాకెట్లు తయారుచేసి అమ్మతున్నట్లు తెలిపారు. ఆదిభట్ల టిసిఎస్ చుట్టుపక్కల ఉన్న కంపెనీలో పని చేస్తున్న సంతోష్ ,శివ ,కరుణ, మిరాజ్ అనే వ్యక్తులకు ఈ ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు రెండు ఫోన్లు 3.2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నా మని గంజాయి విషయంలో ఇంకా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు SHO రాఘవేందర్ రెడ్డి తెలిపారు. అయితే.. అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

# రూ.లక్షకు మించి డ్రా చేస్తున్నారా..

## ఎన్నికల సంఘం హెచ్చరిక తెలుసా



ఢిల్లీ: ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్రమంగా తరలిస్తున్న డబ్బును కట్టడి చేయడంపై ఎన్నికల సంఘం దృష్టి సారించింది. ఈ క్రమంలో బ్యాంకులకు ఈసీ కొన్ని సూచనలు జారీ చేసింది.

బ్యాంక్ ఖాతాలో రూ. 1 లక్ష కంటే ఎక్కువ డిపాజిట్ చేయడం లేదా విత్‌డ్రా చేస్తే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వాలి. గత రెండు నెలల్లో అటువంటి డిపాజిట్లు లేదా ఉపసంహరణలు చేయని వారికి ఈ నియమం వర్తిస్తుంది. ఇది కాకుండా ఏదైనా బ్యాంకు ఖాతా నుంచి రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు డ్రా చేస్తే దాని సమాచారాన్ని జిల్లా ఎన్నికల అధికారి, ఆదాయపు పన్ను శాఖ నోడల్ అధికారికి అందజేయాలి. అలాగే బ్యాంకులన్నీ అనుమానాస్పద లావాదేవీల గురించి జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వాలి. ఈసీ నియమించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీతో జరిగిన సమావేశంలో ఎన్నికల వ్యయానికి సంబంధించి ప్రధాన ఎన్నికల అధికారి ఈ సూచనలు చేశారు. ఇందులో దాదాపు ప్రధాన బ్యాంకులకు చెందిన 51 మంది అధికారులు పాల్గొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థి ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరవాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థి తన పేరుతో లేదా ఏజెంట్‌తో కలిసి ఉమ్మడి ఖాతాను కూడా తెరవవచ్చు. బ్యాంక్ లేదా పోస్టాఫీసులో అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లు ఓపెన్ చేయాలని అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది ఈసీ. ఎన్నికల సమయంలో పట్టుబడ్డ నగదు తీసుకువెళ్లేందుకు క్యూఆర్ రసీదును ఈఎస్ఎంఎస్ పోర్టల్ నుంచి రూపొందించి నగదు రవాణా చేసే వాహనంతో పాటు వచ్చే అధికారులు, ఉద్యోగులకు అందజేయాలని సూచించింది. దీన్ని తనిఖీ సమయంలో చూపాలి. నగదు సమాచారం %ు=% రసీదుతో సరిపోలకపోతే దాన్ని ఉల్లంఘనగా పరిగణిస్తారు.

# గజరాజు ప్రతాపం : అమాంతం ఎత్తి పడేసింది! వీడియో వైరల్

**టూరిస్టులకు చేదు అనుభవం**

**టూరిస్టుల ట్రక్‌ను అమాంతం ఎత్తిపడేసిన గజరాజు**

**భయంతో గజ గజ లాడిపోయిన టూరిస్టులు**

**సరదాగా సఫారీకి వెళ్లిన టూరిస్టులు చేదులో అనుభవం ఎదురైంది.**



తృటిలో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట? వైరల్‌గా మారింది. ఒక ఏనుగును దగ్గరినుంచి చూడాలనుకుని ముచ్చపట్టారు. అంతటితో ఆగకుండా ఫోటో తీయాలని ప్రయత్నించారు. అంతే క్షణాల్లో ఊహించని పరిణామం ఎదురైంది. ఏనుగు సఫారీ ట్రక్కును అమాంతం దొర్లించేసింది. దక్షిణాఫ్రికాలోని పిలానెస్‌బర్గ్ నేషనల్ పార్క్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.

అసలు ఏమైందంటే...

ఏబీసీ న్యూస్ రిపోర్ట్ ప్రకారం పిలానెస్‌బర్గ్ నేషనల్ పార్క్‌లో 22 సీటర్ ట్రక్కులో పర్యాటకులు సఫారీకి వెళ్లారు. ఇంతలో భారీ ఏనుగు కనిపించింది. పర్యాటకులు ఫోటోలు తీయడానికి ప్రయత్నించినపుడు ఏనుగు మరింత దగ్గరగా వచ్చింది. ఉన్నట్టుండి ట్రక్‌పైదాడి చేసింది. ఏనుగును ట్రక్కును అమాతం ఎత్తేసింది. ఇలా చాలా సార్లు పడేసింది. దీంతో ట్రక్ లోపల ఉన్నవాళ్లంతా భయంతో వణికి పోయారు. సీట్ల కింద దాక్కున్నారు. ఇంతలో డ్రైవర్ షో...ఫో గట్టిగా అదిలించాడు. ట్రక్‌పై కొడుతు పెద్దగా శబ్దం చేశాడు. దీంతో ఏనుగు భయపడిందో.. శాంతించిందో తెలియదు గానీ పక్కకు తొలగిపోయింది. దీంతో అందరూ బతుకు జీవుడా అనుకున్నారు. హెండ్రీ బ్లోమ్ ఈ సంఘటనను కెమెరాలో బంధించాడురు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఏనుగు ట్రక్కు దగ్గరకు వచ్చిన సమయంలో పర్యాటకులు ఫోటోలు తీయాలనుకున్నందున అది దూకుడుగా ప్రవర్తించిందని పార్క్ అధికారి తెలిపారు ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదన్నారు. అయితే బాగా బెంబేలెత్తిపోయిన ఒక కుటుంబానికి కౌన్సెలింగ్ ఇచ్చినట్టు టూర్ కంపెనీ మాంక్వే గేమ్ ట్రాకర్స్ వెల్లడించారు. మరోవైపు టూర్ గైడ్ సమయానుకూలంగా వ్యవహరించిన తీరును వన్యప్రాణి నిపుణులు ప్రశంసించారు.

# ఇకపై జాత్యాహంకారాన్ని సహించేది లేదు



బ్రసీలియా : ఇకపై జాత్యాహంకారాన్ని సహించేది లేదని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా పేర్కొన్నారు. దాన్ని ప్రపంచవ్యాప్తంగా పోరాటం చేయాల్సిన 'రుగ్మత'గా అభివర్ణించారు.

గురువారం బ్రెజిల్‌లోని నల్లజాతి యువతకు మద్దతుగా ప్రవేశపెట్టిన నూతన పథకాలను ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా విద్య, ఆరోగ్యం, సంస్కృతి, క్రీడలలో వారిని ప్రోత్సహిస్తామని అన్నారు. సామాజిక భద్రత కూడా కల్పించేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. జాత్యాహంకారాన్ని పూర్తిగా నిర్మూలించాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ నల్లజాతీయులు పలు మానవ హక్కుల ఉల్లంఘనల బాధితులుగా మారుతున్నారని, ఇకపై దాన్ని సహించబోమని అన్నారు. ఇకపై నల్ల జాతీయులను చూసినపుడు రంగు గుర్తుకు రాకూడదని, ఓ వ్యక్తిగా గుర్తించాలని అన్నారు. అతనిలో ఆశయాలు, భావాలు కలిగిన వ్యక్తిగా, గౌరవంగా జీవించాలని కోరుకునే వ్యక్తిగా చూడాలని అన్నారు. దేశంలో ఏదోఒక చోట వారి రంగు కారణంగా హింసించబడుతున్నారని అన్నారు. పేద కమ్యూనిటీకి చెందిన వారు బుల్లెట్ బాధితులుగా మిగులుతున్నారని అన్నారు. ఇది సాధారణమని భావించలేమని, నిర్మూలించాల్సిందేనని స్పష్టం చేశారు. జాత్యాహంకార చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించేది లేదని చెప్పారు. తన దేశంలో మరింత సామాజిక న్యాయం, తక్కువ అసమానత, వివక్ష లేకుండా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా ప్రముఖ బ్రెజిల్ ఫుట్ బాల్ క్రీడాకారుడు, ప్రపంచ క్లబ్‌లలో ఆడుతున్న విన్సియస్ జూనియర్ రంగు కారణంగా వివక్షను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇది ప్రపంచ సమస్య అని కేవలం ఒక్క దేశానికే పరిమితం కాలేదని పేర్కొన్నారు.

# బెంగళూర్ సంక్షోభం మొత్తం దేశానికి తప్పదా..?

## రిజర్వాయర్లలో 38 శాతం నీటి నిల్వలు..



వేసవి కాలం పూర్తిగా రాకముందే దేశంలోని పలు నగరాలు నీటి సంక్షోభంలో చిక్కుకున్నాయి. ముఖ్యంగా గత కొన్ని రోజులుగా ఇండియా సిలికాన్ వ్యాలీ బెంగళూర్ నీటి కొరతతో ఇబ్బందులు పడుతోంది. నగర వాసులకు రోజుకు 2600 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా.. ఇప్పటికే 500 మిలియన్ లీటర్ల కొరత ఉంది. బెంగళూరులో 14,000 బోర్‌వెల్‌లు ఉండగా వాటిలో 6,900 ఎండిపోయాయి. ఇదిలా ఉంటే, దేశవ్యాప్తంగా ఇలాంటి పరిస్థితులే రాబోతున్నాయా.?? అంటే రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని చూస్తే సంక్షోభం తప్పేలా లేదని అనిపిస్తోంది. వేసవికి ముందే దేశంలోని 150 ప్రధాన రిజర్వాయర్లలో ప్రస్తుత నిల్వ సామర్థ్యం వాటి మొత్తం సామర్థ్యంలో కేవలం 38 శాతం మాత్రమే ఉంది. గత దశాబ్దపు సగటులో పరిశీలిస్తే, ఈ కాలానికి అతితక్కువ అని గణాంకాలు చెబుతున్నాయి. సెంట్రల్ వాటర్ కమిషన్ వీక్లీ బులెటిన్ ప్రకారం.. కర్ణాటక, ఇతర రాష్ట్రాల్లో గతేడాదితో పోలిస్తే ఇదే కాలానికి తక్కువ నిల్వ స్థాయిలు నమోదయ్యాయి. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్, త్రిపుర, రాజస్థాన్, బీహార్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ (రెండు రాష్ట్రాలలో కలిపి రెండు ప్రాజెక్టులు), తమిళనాడుతో సహా అనేక ఇతర రాష్ట్రాలు కూడా గతేడాదితో పోలిస్తే తక్కువ నీటి నిల్వ స్థాయిలను నివేదించాయి. అధికార సమాచారం ప్రకారం.. ఈ 150 రిజర్వాయర్లలో మొత్తం నిల్వ సామర్థ్యం 178.784 %దీజవీ%, ప్రస్తుతం ఈ రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న ప్రత్యక్ష నిల్వ 67.591 %దీజవీ%గా ఉంది. ఇది 38 శాతం. గతేడాది ఇదే కాలానికి 80.557 %దీజవీ% లైవ్ స్టోరేజీ అందుబాటులో ఉంది, గత దశాబ్దంలో సగటున 72.396 %దీజవీ%గా ఉంది.

# 1 శాతం మంది చేతుల్లోనే భారత్

**- హామీలు విస్మరించిన బీజేపీ**

**- దేశంలో నిరంకుశ పాలన : వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ నివేదిక వెల్లడి**



న్యూఢిల్లీ : భారత జాతీయ ఆదాయంలో ఎక్కువ భాగం దేశంలో అత్యంత సంపన్నులైన (కోటీశ్వరులు) కేవలం 1 శాతం ప్రజల చేతిలోనే ఉండిపోతోంది. అమెరికా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాలతో పోలిస్తే జాతీయ ఆదాయంలో వీరి వాటాయే ఎక్కువ. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ మంగళవారం ప్రచురించిన నివేదిక ప్రకారం 2014-15, 2022-23 మధ్యకాలంలో దేశంలో సంపదకు సంబంధించి ఆదాయ అసమానతలు అధికంగా ఉన్నాయి. ఆర్థికవేత్తలు నితిన్ కుమార్ భారతి, లూకస్ ఛాన్సెల్, థామస్ పికెట్టి, అన్మోల్ సోమంచి ఈ నివేదికను రూపొందించారు.

ఈ నివేదిక ప్రకారం అత్యంత సంపన్నులైన 1% జనాభా యొక్క ఆదాయం, సంపద వాటాలు అధిక చారిత్రక స్థాయిల్లో ఉన్నాయి. 2022-23లో దేశ ఆదాయంలో 22.6%, సంపదలో 40.1% వీరి వద్దే ఉంది. వీరి సంపద వాటా 1961 తర్వాత ఈ స్థాయిలో ఉండడం ఇదే మొదటిసారి. ఆదాయాలు, సంపదలు కొద్ది మంది వద్దే పోగుపడి ఉండడం సమాజం, ప్రభుత్వంపై ప్రభావం చూపుతుంది. ఇటీవలి సంవత్సరాలలో దేశంలో కీలకమైన సంస్థలు వీరి వద్ద రాజీ పడిపోయాయి.

2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత దశాబ్ద కాలంలో అనేక ప్రధాన రాజకీయ, ఆర్థిక పరిణామాలు చోటుచేసుకున్నాయి. 'దేశాన్ని అభివృద్ధి చేస్తామని, ఆర్థిక సంస్కరణలు చేపడతామని హామీ ఇచ్చి బీజేపీ అధికారంలోకి వచ్చింది. వరుసగా రెండుసార్లు దేశాన్ని పాలించింది. అయితే ఈ కాలంలో నిర్ణయాలు తీసుకునే అధికారం ఒకే వ్యక్తి చేతిలో కేంద్రీకృతమైంది. ఫలితంగా అది నిరంకుశ పాలనకు దారితీసింది. బడా వ్యాపారవేత్తలు, ప్రభుత్వం మధ్య సంబంధాలు పెరిగిపోతున్నాయి' అని ఆ నివేదిక వివరించింది. ఫోర్బ్స్ బిలియనీర్ ర్యాంకింగులను ఈ నివేదిక ఉటంకించింది. సుమారు రూ.100 కోట్ల కంటే నికర సంపద ఎక్కువగా ఉన్న భారతీయులు 1991లో ఒక్కరు మాత్రమే ఉండగా 2022 నాటికి వారి సంఖ్య 162కు పెరిగింది. ఇదే కాలంలో ఈ వ్యక్తుల మొత్తం నికర సంపద దేశ నికర జాతీయాదాయంలో 1% నుండి 25%కి పెరిగింది. ఆదాయం, సంపదను లెక్కించడానికి దేశంలో పన్ను వ్యవస్థను పునర్వ్యవస్థీకరించా ల్సిన అవసరం ఉన్నదని నివేదిక అభిప్రాయపడింది. ఆరోగ్యం, విద్య, పోషకాహారం వంటి విషయాలలో ప్రభుత్వ పెట్టుబడులు సగటు భారతీయుల కోసమే ఉండాలి తప్పించి సంపన్నుల కోసం కాదని స్పష్టం చేసింది. భారత్‌లో ఆర్థిక సమాచారం నాణ్యత పేలవంగా ఉన్నదని, ఇటీవలి కాలంలో అది పడిపోతోందని నివేదిక తెలిపింది. అధికారిక సమాచారం మరింతగా అందుబాటులో ఉండాలని, అసమానతలపై అధ్యయనం పెంచడంలో పారదర్శకత అవసరమని, ప్రజల మధ్య జరిగే చర్చల్లో ఆధారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నివేదిక సూచించింది.

# ఏఐ వాడని వైద్యులు నిరర్థకం : ప్రముఖ సర్జన్ అతుల్ గవాండె



న్యూఢిల్లీ : ఆరంభంలోనే వ్యాధిని గుర్తించేందుకు సాయపడే కృత్రిమ మేథను (ఏఐ) ఉపయోగించని వైద్యులు నిరర్థకమని ప్రముఖ సర్జన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఏఐ ద్వారా డాక్టర్లను రీప్లేస్ చేయలేమని, కానీ ఏఐని ఎలా వినియోగించాలో తెలియని డాక్టర్ స్థానంలో ఈ టెక్నాలజీ వాడకం తెలిసిన మరో డాక్టర్ ముందుకొస్తారని ప్రముఖ అమెరికన్ సర్జన్, రచయిత, యూఎస్‌ఎయిడ్ గ్లోబల్ హెల్త్ చీఫ్ డాక్టర్ అతుల్ గవాండె పేర్కొన్నారు. భారత్-అమెరికా గ్లోబల్ హెల్త్ పార్టనర్‌షిప్ బలోపేతం దిశగా భారత్ పర్యటనలో ఉన్న అతుల్ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు ముచ్చటించారు. ఏఐ వ్యవస్థల వినియోగంతో వచ్చే ప్రయోజనాలు ఇప్పటికే మన కండ్ల ముందున్నాయని చెప్పారు. ఏఐ సిస్టమ్ ద్వారా వెంటనే చదవగలిగే ఛాతీ ఎక్స్-రే సిస్టమ్‌లు అభివృద్ధి చేయబడ్డాయని తెలిపారు.

దీంతో రోగి పరిస్థితిని తక్షణమే ఆకళింపు చేసుకోవచ్చని చెప్పారు. ఫలితంగా రోగికి సత్వర చికిత్స అందుతుందని, ప్రజల ప్రాణాలు కాపాడటంలో ఇది ఉపకరిస్తుందని అన్నారు. ఎంతోమంది ప్రాణాలను బలిగొంటున్న టీబీ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించవచ్చని గవాండె తెలిపారు.

# మాస్కో ఉగ్రదాడిలో ఉక్రెనియన్ల పాత్రను దాస్తున్న అమెరికా.. ఆరోపించిన రష్యా



మాస్కో: రష్యా రాజధాని మాస్కోలో జరిగిన ఉగ్రదాడిలో ఉక్రెనియన్ల పాత్ర ఉన్నట్లు రష్యా అనుమానం వ్యక్తంచేస్తున్నది.

దాడికి సంబంధించి ముందే హెచ్చరించామని చెప్పిన అమెరికా.. అందులో ఉక్రేనియన్ల పాత్రకు సంబంధించిన విషయాన్ని దాచిపెడుతున్నదని ఆరోపించింది. మాస్కోలోని క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లో చొరబడిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 60 మందికిపైగా చనిపోగా, మరో 100 మంది గాయపడ్డారు. దాడిచేసింది తామేనని ఐసిస్ ప్రకటించింది.

కాగా, ఉగ్రదాడి జరిగే అకాశం ఉందని నెల రోజుల క్రితమే రష్యాను హెచ్చరించినట్లు అమెరికా ప్రకటించింది. ఇదే విషయమై జాతీయ సెక్యూరిటీ కౌన్సిల్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ మాట్లాడుతూ.. దాడికి సంబంధిచిన చిత్రాలు హృదయవిదారకంగా ఉన్నాయని చెప్పారు. ఇది తమను షాక్‌కు గురిచేసిందన్నారు. అయితే దాడిలో ఉక్రెయినియన్లు పాలుపంచుకున్నారాని మీడియా ప్రతినిథులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం దాటవేశారు. కాల్పుల్లో ఉక్రెయిన్ లేదా ఆదేశ పౌరుల పాత్ర ఉన్నట్లు ప్రస్తుతానికి తమవద్ద ఎలాంటి సమాచారం లేదన్నారు. అయితే ఈ దాడిలో ఉక్రేనియన్ల పాత్రను అమెరికా దాచిపెడుతున్నదని రష్యా ఆరోపించింది.

# అమెరికాలో భారతీయ విద్యార్థులకు కీలక సూచనలు

అగ్ర రాజ్యం అమెరికాలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు భారతీయుల్ని కలవరపెడుతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు భారత సంతతికి చెందిన తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు.

మరీ ముఖ్యంగా దుండగుల చేతిలో విద్యార్థులు బలైపోతున్నారు. మంచి భవిష్యత్ ఉంటుందని అమెరికాకు పంపిస్తుంటే.. కన్న తల్లిదండ్రులకు మాత్రం దు:ఖం కలిగిస్తున్నారు. ఇటీవలే ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన 20 ఏళ్ల అభిజిత్ ప్రాణాలు కోల్పోగా.. తాజాగా హైదరాబాద్‌కు చెందిన మరో విద్యార్థి కిడ్నాపర్ల చెరలో ఉన్నాడు. ఈ స్టూడెంట్ ఆచూకీ ఇంకా లభించలేదు. మరోవైపు తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో పెప్సీకో మాజీ సీఈఓ ఇంద్రానూయీ.. భారతీయ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

అమెరికాలో వెలుగుచూస్తున్న భారతీయ, భారత మూలాలున్న విద్యార్థుల మరణాలు, అదృశ్యం ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పెప్సీకో మాజీ సీఈవో ఇంద్రానూయీ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక చట్టాలను గౌరవిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆమె మాట్లాడిన వీడియోను న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం 'ఎక్స్' ట్విట్టర్‌లో పోస్టు చేసింది. ఇటీవల కొందరు విద్యార్థులు ఎదుర్కొన్న దురదృష్టకర పరిస్థితుల గురించి విన్నానని.. అందుకే మీతో మాట్లాడేందుకు ఈ వీడియో రికార్డు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండటం ముఖ్యమని.. చట్టానికి లోబడి ఉండాలని తెలిపారు. రాత్రి పూట చీకటి ప్రదేశాలకు ఒంటరిగా వెళ్లొద్దన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని దయచేసి అతిగా మద్యం సేవించొద్దని కోరారు. ఇవన్నీ విపత్తుకు దారితీసే అంశాలని కుటుంబాలకు దూరంగా అమెరికాకు వచ్చిన కొత్తలో స్నేహితులు, కొత్త అలవాట్ల వంటివాటిపై జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు ఇంద్రానూయీ సూచించారు. భారతీయ విద్యార్థులు కఠోర శ్రమ, విజయానికి చిరునామాలు అని ఆమె గుర్తుచేశారు. అదే సమయంలో కొందరు డ్రగ్స్‌కు బానిసలవుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని.. అవి ప్రాణాంతకం. మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు కెరీర్ అవకాశాలను దెబ్బతీస్తాయని తెలిపారు. అలాగే మీ వీసా స్టేటస్ గురించి తెలుసుకోవాలని సూచించారు. అలాగే పార్ట్‌టైం ఉద్యోగం విషయంలో కూడా దానికున్న చట్టబద్ధతను అర్థం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యాసంస్థల పట్ల కూడా అవగాహనతో ఉండాలని, స్కామ్‌లు, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆమె హెచ్చరించారు. తాజాగా అమెరికాలో చదువుతున్న హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ మహ్మద్ అనే విద్యార్థి మార్చి 7వ తేదీ నుంచి అదృశ్యమయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చిందని అబ్దుల్ తండ్రి సలీం తెలిపారు. అడిగిన మొత్తం ఇవ్వకపోతే కుమారుడి కిడ్నీ విక్రయిస్తామని హెచ్చరించినట్లు చెప్పారు. ఈ ఘటనపై అమెరికా పోలీసులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కిడ్నాపర్ల కోసం గాలిస్తున్నారు.



# విజయ్ దేవరకొండను పార్టీ అడిగిన రష్మిక





టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' .
%పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ట్రైలర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ట్రైలర్‌పై రష్మిక ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. " 'ఫ్యామిలీ స్టార్' చాలా బాగుంది. నాకు చాలా ఇష్టమైన విజయ్ దేవరకొండ, పరశురామ్.. 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఏప్రిల్ 5 కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా. మీరు తప్పకుండా హిట్ కొడతారు. హిట్ కొట్టిన తర్వాత నాకు పార్టీ కావాలి". అంటూ రష్మిక పోస్ట్ పెట్టింది. కాగా దీనిపై విజయ్ రిప్లయ్ ఇస్తూ క్యూటెస్ట్ అంటూ పెట్టాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# యానిమల్‌లో జోయా పాత్ర సక్సెస్‌కు


## కారణమదేనంటున్న తృప్తి డిమ్రి



గతేడాది రణ్‌బీర్‌కపూర్ టైటిల్ రోల్‌లో నటించిన యానిమల్ సినిమాలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించి సూపర్ బ్రేక్ అందుకుంది తృప్తి డిమ్రి ఈ ఉత్తరాఖండ్ భామ పోషించిన జోయా పాత్రకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. యానిమల్ సక్సెస్‌తో తృప్తి డిమ్రి ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య అమాంతం పెరిగిపోయిందంటే.. జోయా పాత్ర ఆడియెన్స్ పై ఎలాంటి ప్రభావం చూపించిందో అర్థం చేసుకోవచ్చు.
యానిమల్‌లో తన పాత్ర ఎందుకు సక్సెస్ అయిందో చెప్పుకొచ్చింది. నేషనల్ మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో జోయా పాత్రలో జాతీయ స్థాయిలో క్రేజీ రావడానికి కారణమేంటని అడుగగా తృప్తి డిమ్రి స్పందిస్తూ.. తన మీద తనకున్న నమ్మకం, అన్నింటిని ఎదుర్కొనగలిగే సామర్థ్యం, అంతర్గత సమస్యలపై పోరాడే స్వభావం.. ఇవన్నీ తన బ్యాక్ స్టోరీలో భాగమేననుకుంటున్నారు. అందుకే జోయా ఇతర అని పాత్రల కంటే భిన్నంగా ఉందనుకుంటున్నా. తన అమాకత్వం, బోల్డ్‌నెస్, విపత్కర పరిస్థితులను నిశ్శబ్ధంగా ఛేదించే గుణం లాంటి లక్షణాలు జోయా పాత్రను పవర్‌ఫుల్ చేశాయి. అందుకే యానిమల్ జోయా పాత్రకు చాలా సక్సెస్ అయిందని చెప్పింది. ప్రేక్షకులంతా తన రోల్‌కు కనెక్ట్ అవుతున్నందుకు ఆనందంగా ఉందంది తృప్తి డిమ్రి.
యానిమల్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న తృప్తి డిమ్రి గూగుల్‌లో నెటిజన్లు ఎక్కువగా సెర్చ్ చేస్తున్న జాబితాలో టాప్‌లో నిలవడం విశేషం. ఇక సోషల్ మీడియాలోనూ ఎప్పటికప్పుడు హాట్ హాట్‌గా అందాలు ఆరబోసి.. కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది తృప్తి డిమ్రి.

# రాధిక అక్కా మళ్లీ వచ్చిందిరోయ్..


## టిల్లన్నకు షాకిచ్చిన నేహాశెట్టి..



సిద్ధూ జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం డీజే టిల్లు బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో నేహా శెట్టి కథానాయికగా నటించింది.
ఈ మూవీలో సిద్ధూ టిల్లు పాత్రలో కనిపించగా.. నేహా రాధిక పాత్రలో నటించింది. బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ వర్షం కురిపించిన డీజే టిల్లు చిత్రానికి ఇప్పుడు సీక్వెల్ తీసుకువచ్చారు. అదే టిల్లు స్క్వేర్. కానీ ఇందులో నేహా శెట్టికి బదులుగా అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. సిద్ధూ జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం డీజే టిల్లు బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో నేహా శెట్టి కథానాయికగా నటించింది. ఈ మూవీలో సిద్ధూ టిల్లు పాత్రలో కనిపించగా.. నేహా రాధిక పాత్రలో నటించింది.
బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ వర్షం కురిపించిన డీజే టిల్లు చిత్రానికి ఇప్పుడు సీక్వెల్ తీసుకువచ్చారు. అదే టిల్లు స్క్వేర్. కానీ ఇందులో నేహా శెట్టికి బదులుగా అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. ఈరోజు ఈ గ్రాండ్ గా రిలీజ్ అయ్యింది.
ఉదయం నుంచే ఈ చిత్రానికి పాజిటివ్ రివ్యూస్ వస్తున్నాయి. మరోసారి టిల్లన్న మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందని.. దాదాపు రెండు గంటలపాటు ప్రేక్షకులను ఫన్ ఎంటర్టైన్మెంట్ పక్కా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు టిల్లు స్క్వేర్ లో రాధిక గెస్ట్ అప్పీరియన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. లో మరోసారి రాధిక పాత్రలో నేహాశెట్టి కనిపించిందని వీడియోస్ షేర్ చేస్తున్నారు అడియన్స్. ఆ వీడియోలో టిల్లు ముందు బ్లాక్ కలర్ పెద్ద కారులో నుంచి రాధిక దిగి వస్తుంది. తన ఎదురుగా రాధికను చూసి షాకయ్యాడు సిద్ధూ. ఈ సన్నివేశం వీడియో ఇప్పుడు వైరలవుతుంది. దీంతో మళ్లీ రాధిక అక్కా వచ్చిందిరోయ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# మెకానిక్ రాకీగా విశ్వక్‌సేన్..

## స్టన్నింగ్ టైటిల్, ఫస్ట్ లుక్ వైరల్



టాలీవుడ్ హీరో విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి విశ్వక్ సేన్ 10 (%ూ% 10). రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్నాడు.
విశ్వక్‌సేన్ చేతిలో పానను పట్టుకొని పైకి చూపిస్తున్న స్టిల్‌తో ఇప్పటికే అప్‌డేట్ అందించారు మేకర్స్. ఇవాళ విశ్వక్‌సేన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మూవీకి మెకానిక్ రాకీ %వీవఎష్ఘుఅఅఎ =శీఙవఎ% టైటిల్‌ను ఫైనల్ చేశారు.
తాజా టైటిల్ లుక్ చూస్తుంటే మాస్ కా దాస్ తనలోని ఫన్ యాంగిల్‌తో ఈ సారి బాక్సాఫీస్ గట్టిగానే దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నట్టు అర్థమవుతోందంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది..ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తుండగా.. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.
విశ్వక్ సేన్ దీంతోపాటు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11 (%ూ% 11)వ సినిమాగా వస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (%+ఘఅస్త్రం శీట +శీఝఝతీఱ%) లో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌ను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. మరోవైపు రామ్ నారాయణ్ దర్శకత్వంలో %ూ%12 చిత్రంలో నటిస్తున్నాడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మించనుంది. ఈ మూవీ అప్‌డేట్ నేడు సాయంత్రం 04:05 గంటలకు రానుంది.
మెకానిక్ రాకీగా టైటిల్, ఫస్ట్ లుక్..


# మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బర్త్ డే స్పెషల్..

## బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ ఆన్ ది వే



ఈ నగరానికి ఏమైంది సినిమాలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో డిఫరెంట్‌గా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించాడు విశ్వక్‌సేన్
%ఆ తర్వాత ఫలక్‌నుమా దాస్ తెరకెక్కించి మాస్ కా దాస్‌గా మారిపోయాడు. సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలు ఎంచుకుంటూ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడమే లక్ష్యంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాడు విశ్వక్‌సేన్. ఈ టాలెంటెడ్ యాక్టర్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ వరుస అప్‌డేట్స్ రాబోతున్నాయి. ఇప్పటికే %ూ%10 టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ చేయబోతున్నట్టు ప్రకటించారని తెలిసిందే. తాజాగా %ూ%12 వార్త షేర్ చేశారు మేకర్స్. ఈ చిత్రాన్ని భగవంత్ కేసరి లాంటి బ్లాక్ బస్టర్ హిట్టందించిన షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మించనుంది. ఆమె ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్నాం అంటూ మేకర్స్ స్టన్నింగ్ అప్‌డేట్ అందించారు. తాజా ప్రాజెక్ట్‌లో తాను లేడీ గెటప్‌లో కనిపించబోతున్నట్టు గామి ప్రమోషనల్ ఈవెంట్‌లో ఇప్పటికే చెప్పాడు విశ్వక్‌సేన్. కొత్త దర్శకుడు ఈ ప్రాజెక్ట్‌ను డైరెక్ట్ చేయబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. విశ్వక్‌సేన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి విశ్వక్ సేన్ 10 (%ూ% 10). రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది. ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది ఈ మూవీని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. విశ్వక్ సేన్ దీంతోపాటు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11 (%ూ% 11) ప్రాజెక్ట్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (%+ఘఅస్త్రం శీట +శీఝఝతీఱ%) లో నటిస్తున్నాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు.

# సూపర్‌హిట్ సినిమాతో థియేటర్స్‌కి వస్తున్నాం



'కుటుంబాన్ని పైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తీ ఫ్యామిలీస్టారే అనేదే ఈ సినిమా కథ. మీలోనూ ఫ్యామిలీ స్టార్స్ ఉంటారు. లేకపోతే ఈ సినిమా చూశాక ఫ్యామిలీస్టార్ అవ్వాలనుకుంటారు' అని నిర్మాత దిల్ రాజు అన్నారు.
విజయ్ దేవరకొండ హీరోగా పరశురామ్ పెట్ల దర్శకత్వంలో శిరీష్‌తో కలిసి ఆయన నిర్మించిన చిత్రం 'ఫ్యామిలీస్టార్'. మృణాల్‌ఠాకూర్ కథానాయిక. ఈ చిత్రం ట్రైలర్‌ని గురువారం చిత్రబృందం విడుదల చేశారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడారు.
' ఈ సినిమాలో విజయ్ కేరక్టర్‌ని క్లాస్, మాస్ అనే తేడా లేకుండా అందరికీ నచ్చేలా డిజైన్ చేశాడు పరశురామ్. వినోదంతోపాటు యూత్‌ఫుల్ ఎమోషన్స్ కూడా ఆయన పాత్రలో ఉంటాయి. పరశురామ్ మార్క్ సున్నితమైన కామెడీ ఆకట్టుకునేలా వుంటుంది. 21ఏళ్ల క్రితం ఏప్రిల్ 5న నా తొలి సినిమా 'దిల్' విడుదలైంది.
ఆ సినిమాతో దిల్‌రాజుగా మారాను. ఇప్పుడు 21ఏళ్ల తర్వాత అదే డేట్‌లో 'ఫ్యామిలీస్టార్' వస్తున్నది. మిమ్మల్ని ఫుల్ ఎంటర్‌టైన్ చేస్తుంది. ఒక సూపర్‌హిట్ సినిమాతో థియేటర్స్‌కి వస్తున్నాం' అంటూ నమ్మకం వ్యక్తం చేశారు దిల్‌రాజు. ఈ సినిమాలోని అన్ని అంశాలూ ప్రేక్షకులకు నచ్చుతాయని, ఈ సినిమాతోపాటు ఇందులోని పాత్రధారులు కూడా కొన్నేళ్లపాటు ప్రేక్షకులకు గుర్తుండిపోతారని దర్శకుడు పరశురామ్ చెప్పారు.

# ఒక్కో సీన్‌లో ఒక్కోలా కనిపిస్తా..



'ఇందులోని నా పాత్రలో మల్టిపుల్ షేడ్స్ ఉంటాయి. రెగ్యులర్ హీరోయిన్ పాత్రలా ఉండదు. ఒక్కో సీన్‌లో ఒక్కోలా కనిపిస్తా.' అని ఆయుషి పటేల్ అంటున్నది.
ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'కలియుగ పట్టణంలో'. విశ్వకార్తికేయ కథానాయకుడు. రమాకాంత్‌రెడ్డి దర్శకుడు. డాక్టర కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ నిర్మాతలు. శుక్రవారం సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆయుషి పటేల్ విలేకరులతో ముచ్చటించింది. 'చిన్నప్పట్నుంచీ సినిమాలంటే ఇష్టం. పవన్‌కల్యాణ్ ఫ్యాన్‌ని. ఆయనలా ఎదగాలనుకునేదాన్ని. అనుకోకుండా ఈ సినిమాతో హీరోయిన్ అయ్యాను. కడపలో అందమైన లొకేషన్లలో ఈ సినిమా తీశారు. అక్కడి ప్రజలు నన్నెంతో సపోర్ట్ చేశారు. నా తొలి సినిమా అనుభవాన్ని జీవితంలో మరిచిపోలేను.' అని తెలిపింది ఆయుషి. రెండు గంటలు ఈ కథను దర్శకుడు నేరేట్ చేశాడని, అలాగే క్లారిటీగా సినిమా తీశాడని, నిర్మాతలు కూడా ఎక్కడా రాజీ పడలేదని, మంచి టీమ్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయుషి పటేల్ అన్నారు.

# టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నయా స్టెప్

శ్రీమంతుడు సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్‌గా కొనసాగుతోంది మైత్రీ మూవీ మేకర్స్ ఈ టాప్ బ్యానర్ నుంచి వచ్చిన సినిమాల్లో ఒకటి రెండు మినహా అన్ని బ్లాక్ బస్టర్ హిట్స్ నిలిచాయి. పుష్ప, రంగస్థలం, పుష్ప 2, వాల్తేరు వీరయ్య లాంటి హిట్స్ అందించిన మైత్రీ మూవీ మేకర్స్ సరికొత్త ముందడుగు వేయబోతుంది. ఇప్పటివరకు సినిమాల నిర్మాణం వరకే పరిమితమైన ఈ టాప్ బ్యానర్ ఇక పంపిణీ రంగంలో కూడా తన సత్తా చాటేందుకు రెడీ అవుతోంది.
ఇప్పటికే సలార్‌ను విడుదల చేసిన భారీ వసూళ్లను రాబట్టుకుని సక్సెస్‌ఫుల్‌గా థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజా అప్‌డేట్ ఏంటంటే.. మైత్రీ మూవీ మేకర్స్ సెవెన్ స్క్రీన్ మల్టీప్లెక్స్, మైత్రీ సినిమాస్ నేడు గుంటూరులో లాంఛ్ కానుంది. గుంటూరులోని కాస్లీ ఏరియాలో నయా షాపింగ్‌మాల్‌లో మైత్రీ సినిమాస్ అందుబాటులో ఉండనుంది. మైత్రీ సినిమాస్ టిల్లు 2ను విడుదల చేయనుంది. దీనికి సంబంధించి ప్రత్యేకంగా ఓ ఈవెంట్‌ను కూడా ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటిదాకా సినిమాల నిర్మాణంతో కాసులు సంపాదించిన మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూషన్ రంగంలో కూడా రాణించాలన్నారు ఆకాంక్షిస్తున్నారు మూవీ లవర్స్.

# కోటలు దాటేస్తున్న యష్ సినిమా బడ్జెట్.. కారణం ఏంటంటే ??

కేజియఫ్ ఇచ్చిన ధైర్యంతో యశ్ నెక్ట్ బడ్జెట్ కోటలు దాటేస్తుందా..? కన్నడ కనీసం ఊహల్లో కూడా లేని బడ్జెట్‌ను టాక్సిక్ కోసం పెడుతున్నారా..? కేవలం ఒక్క అనుభవం ఉన్న దర్శకురాలిపై ఇంత బడ్జెట్ పెట్టడానికి కారణమేంటి..?
ప్రాజెక్ట్‌పై అంత నమ్మకమేంటి..? యశ్ ఒక్కడే ఇంత భారం మోయగలరా..? కేజియఫ్ అనే ఒక్క తో కన్నడ రేంజ్‌నే మార్చేసారు ప్రశాంత్ నీల్ అండ్ యశ్. కేజియఫ్ ఇచ్చిన ధైర్యంతో యశ్ నెక్ట్ బడ్జెట్ కోటలు దాటేస్తుందా..? కన్నడ కనీసం ఊహల్లో కూడా లేని బడ్జెట్‌ను టాక్సిక్ కోసం పెడుతున్నారా..? కేవలం ఒక్క అనుభవం ఉన్న దర్శకురాలిపై ఇంత బడ్జెట్ పెట్టడానికి కారణమేంటి..? ప్రాజెక్ట్‌పై అంత నమ్మకమేంటి..? యశ్ ఒక్కడే ఇంత భారం మోయగలరా..? కేజియఫ్ అనే ఒక్క తో కన్నడ రేంజ్‌నే మార్చేసారు ప్రశాంత్ నీల్ అండ్ యశ్. అప్పటి వరకు 50 కోట్లు కూడా లేని మార్కెట్‌ను తీసుకెళ్లి 1000 కోట్లపై కూర్చోబెట్టారు ఈ ఇద్దరూ. దాంతో వాళ్ల నెక్ట్స్ ల బడ్జెట్ కూడా అలాగే పెరిగిపోతుంది.
ఇప్పటికే ప్రశాంత్ నీల్ ఒక్కో కు వందల కోట్లు ఖర్చు చేయిస్తున్నారు. సలారే దీనికి నిదర్శనం. యశ్ తర్వాతి కోసం కూడా భారీ బడ్జెట్ పెడుతున్నారు. కేజియఫ్ 2 పార్ట్స్ కోసం కలిపి 200 కోట్లు ఖర్చు చేస్తే.. కేవలం యశ్ 19 కోసమే 300 కోట్ల బడ్జెట్ పెడుతున్నారని తెలుస్తుంది. గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ కు టాక్సిక్ అనే టైటిల్ కూడా ఖరారు చేసారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఈ వస్తుంది. %ఖఎచీ% ప్రొడక్షన్స్ ఈ ను నిర్మిస్తున్నారు. టాక్సిక్ కోసం యశ్ 100 కోట్లకు పైగానే రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు.
బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఇందులో యశ్ సోదరిగా నటించబోతున్నట్లు తెలుస్తుంది. సాయి పల్లవి హీరోయిన్‌గా దాదాపు ఖరారైపోయింది. యశ్‌కు పాన్ ఇండియన్ మార్కెట్ ఉండటంతో బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కావట్లేదు మేకర్స్. చూడాలిక.. కేజియఫ్ క్రేజ్ టాక్సిక్‌కు ఎంతవరకు వర్కవుట్ అవుతుందో..?

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**